ప్రజాశక్తి

గురువారం 13 నవంబర్ 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

తుపాను తుడిచేసింది..

- సిఎం చంద్రబాబుకు మొరపెట్టుకున్న నేతలు
- సాయం కోసం ఎదురుచూపులు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మొంథా తుపాను తుడిచేసిందని పలువురు ఎమ్మెల్యేలు పీసీపల్లి వద్ద ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభోత్సవానికి వచ్చిన సిఎం చంద్రబాబుకు మొరపెట్టుకున్నారు. నిధులు ఇచ్చి పనులు చేపట్టేలా చూడాలని కోరారు. ఆయన చూద్దామని నేతలకు చెప్పారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్లతో పాటు పలువురు ఇదే సమస్యను ఆయన దృష్టికి తీసుకుపోయారు. పంటలు, రోడ్లు, డ్రైన్లు, దెబ్బతిన్నాయని వివరించారు. వర్షాలకు భారీ నష్టం జరిగిందని, తక్షణం చర్యలు చేపట్టేందుకు కూడా నిధుల్లేవని ఆయనకు వివరించే యత్నం చేశారు. మరో వైపు కేంద్ర బృందాలూ పర్యటించాయి. నష్టం ఎక్కడ జరిగిందో అక్కడ పర్యటించలేదు. ఎక్కువ నష్టం పశ్చిమ ప్రాంతంలో జరిగింది. కేంద్ర బృందాలు ఒంగోలు, నాగులుప్పలపాడు మండలాల్లో పర్యటించాయి. అధికారులు ఏర్పాటుచేసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలు, రోడ్ల ఛాయాచిత్రాలను పరిశీలించారు. అధికారులూ నివేదికలు తయారు చేసి సమర్పించారు. మరోవైపు సిఎం చంద్రబాబు తోనూ అమరావతిలో కేంద్రబృందం సభ్యులు భేటీ అయ్యారు. ఇవన్నీ చకచకా సాగిపోయాయి. ఇప్పుడు ఏ పనిచేయాలన్నా పైసా కూడా డబ్బుల్లేవు. తాత్కాలిక చర్యలు చేపట్టారు. ఇపుడు పూర్తిస్థాయిలో పనులు చేపట్టాలి. లేకుంటే ముంపు సమస్య అదే తీరున కొనసాగుతుంది. మళ్లీ తుఫాను వస్తే అంతే. మునగడమే. వర్షాలకు చేతికందే పంటలు నీళ్లపాలయ్యాయి. 10,274 హెక్టార్ల లో పత్తి,జొన్న సజ్జ,మొక్కజొన్న తదితర పంటలు దెబ్బతిన్నాయి. మరో 870 హెక్టార్లలో ఉద్యాన వన పంటలు దెబ్బతిన్నట్లు తేల్చారు. రహదారులకు రూ.180.66 కోట్లు, పంచాయతీ రాజ్‌కు 70.42 కోట్లు, మున్సిపల్‌శాఖ పరిధిలో రూ.10.91 కోట్లు, విద్యుత్‌శాఖకు రూ.3.36 కోట్లు, ఇళ్లు దెబ్బతినడం వల్ల రూ.47 లక్షలు నష్టం వాటిల్లింది. మత్స్యశాఖ పరిధిలో రూ.88 లక్షలు, పశుసంవర్ధశాఖ పరిధిలో రూ.19 లక్షలు ▶ 2లో

పనుల్లో వేగం పెంచకపోతే

చర్యలు తప్పవు..

- 'వెలిగొండ' పనులపై మంత్రి నిమ్మల తీవ్ర అసంతృప్తి
- గడువులోగా పూర్తి చేయాలని ఆదేశం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

'పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు' నిర్మాణంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. 2026 చివరి నాటికి వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయాలని, నీటిని ఆయకట్టుకు విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

'గత వారం క్రితం వెలిగొండ ప్రాజెక్టు పనులు పరిశీలించా... మళ్లీ పనులు ఎలా జరుగుతున్నాయో చూడాలని వచ్చా... కానీ పనుల్లో పురోగతి మాత్రం కనిపించడం లేదు' అని మంత్రి నిమ్మల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై కూడా పనుల్లో వేగం పెంచకపోతే అధికారులతో పాటు ఏజెన్సీలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గత వారంలో ఎలా ఉందో ఇప్పుడే అదే విధంగా ఉండటంతో అధికారులపై మంత్రి నిమ్మల నిప్పులు చెరిగారు. బుధవారం నాడు మంత్రి నిమ్మల రామానాయుడు వెలిగొండ ప్రాజెక్టులో భాగమైన సొరంగాల వద్ద జరుగుతున్న పనులను మరోసారి పరిశీలించారు. తుపాను ప్రభావంతో దెబ్బతిన్న ఫీడర్ కెనాల్‌కు పడిన గండ్లు, జంట సొరంగాల్లో డీవాటరింగ్ పనులను నిపుణుల బందంతో కలసి మంత్రి నిమ్మల పరిశీలించారు. తాను వచ్చి వెళ్లిన వారం రోజులు తరువాత కూడా యుద్ధ ప్రాతిపదికన చేయాల్సిన డివాటరింగ్ పనులు, గండ్లు పూడ్చివేత వంటివి పూర్తి కాకపోవటంపై మండిపడ్డారు. 'ఇలా అయితే ఎలా అంటూ' అసహనం ▶ 2లో

వెలిగొండ ప్రాజెక్టు వద్ద నీటి పంపింగ్ పరిశీలిస్తున్న మంత్రి నిమ్మల

సోషలిజమే మార్గం

సిపిఎం జిల్లా కార్యదర్శి మాబు 3లో

భలే మంచి చౌక బేరం.!

- అమ్మకానికి గిద్దలూరు తహశీల్దార్ కార్యాలయం ?
- ఓఎల్‌ఎక్స్‌లో రూ.20 వేలకు అమ్ముతామని పెట్టిన గుర్తుతెలియని వ్యక్తి

ప్రజాశక్తి-గిద్దలూరు

'గిద్దలూరు పట్టణంలోని తహశీల్దార్ వారి కార్యాలయం అమ్మబడును..' అంటూ ఓఎల్‌ఎక్స్‌లో ప్రస్తుతం ఒక పోస్ట్ చక్కర్లు కొడుతోంది. వివరాల్లోకి వెళితే.. గత నెల అక్టోబర్ 23న గుర్తుతెలియని వ్యక్తి ఓఎల్‌ఎక్స్ ఖాతా ఐడి 1824215740 ద్వారా గిద్దలూరు తహశీల్దార్ కార్యాలయం ఫొటో పెట్టాడు. ధర రూ.20,000 అని వేశారు. ఈ పోస్ట్ ఈ మధ్యకాలంలో చక్కర్లు కొడుతూ ఉంది. ఈ పోస్టు పెట్టిన వ్యక్తిని తహశీల్దార్ కార్యాలయంలో ఎవరైనా రూ.20 వేలు లంచం అడిగారా.? లంచం ఇవ్వడం ఇష్టం లేని వ్యక్తి విసుగు చెంది ఏమైనా సోషల్ మీడియా ద్వారా తన ఆవేదన ఇలా వ్యక్తం చేసి ఉంటారా.? అనే అనుమానాలను నెటిజన్లు వ్యక్తం చేస్తున్నారు.



అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు.!

- ఏపీ మోడల్ కళాశాల వద్ద ఇంటర్ విద్యార్థుల ఆందోళన
- న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్

ప్రజాశక్తి-చీరాల

ఫీజుల పేరుతో ఇంటర్ విద్యార్థుల వద్ద ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ అధికంగా డబ్బులు వసూలు చేస్తూ ప్రశ్నించిన విద్యార్థుల పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విద్యార్థులు ఆరోపిస్తూ బుధవారం చీరాల మండలం ఈపురుపాలెం పరిధిలోని ఆంధ్రప్రదేశ్ మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థులు కళాశాల బైఠాయించి ధర్నా నిర్వహించారు.కాగా అడ్మిషన్ ఫీజు రూ. 250 ఉంటే సుమారు 2500 వరకు ప్రతి విద్యార్థి వద్ద అక్రమంగా నగదును అధికంగా వేలకు వేలు వసూలు చేస్తున్నారని విద్యార్థులు ఆరోపించారు.

మోడల్ కళాశాల వద్ద ఆందోళన చేస్తున్న ఇంటర్ విద్యార్థులు

ఆంధ్రప్రదేశ్ మోడల్ జూనియర్ కళాశాల మరియు హై స్కూల్ నందు ఇంటర్మీడియట్ విభాగం లో సుమారు 140 మంది చదువుకుంటున్నామన్నారు. అయితే ప్రభుత్వం కళాశాల అయిన ఆంధ్రప్రదేశ్ మోడల్ జూనియర్ కాలేజీలో అడ్మిషన్ ఫీజు పేరుతో ఎటువంటి తిరుగు రసీదులు ఇవ్వకుండా మొదటి సంవత్సరం మరియు ద్వితీయ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ విద్యార్థుల నుండి రూ.2500, సీఈసీ విద్యార్థుల నుండి రూ.2000 చొప్పున కాలేజీ ప్రిన్సిపల్ జనుముల సరళ, వైస్ ప్రిన్సిపాల్ గుర్రం సామ్యూల్ జాన్ ఇరువురు కలిసి అక్రమంగా తమ వద్ద నగదు వసూళ్లు చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పరీక్షల ఫీజు నిబంధన ప్రకారం సుమారు రూ.600 ఉండగా బదులుగా ప్రతి విద్యార్థి నుండి రూ.1000 వసూలు ▶ 2లో

వైసిపి ర్యాలీని అడ్డుకుంటున్న పోలీసులు

ఉద్రిక్తతల నడుమ ర్యాలీ

- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా 'వైసిపి' ప్రదర్శన
- అనుమతి లేదంటూ పోలీసులు అడ్డగింత..
- ఇదే చివరి ర్యాలీ అవుతుందని హెచ్చరిక
- చర్చి సెంటర్‌లో నేతల నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ సీపీ ప్రజా ఉద్యమం పేరున చేపట్టిన కార్యక్రమం ఒంగోలులో తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు ఒంగోలు లోని మున్సిపల్ కాలేజ్ గ్రౌండ్ వద్దకు నియోజకవర్గ సమన్వయ కర్త చుండూరు రవిబాబు నేతృత్వంలో వందలాది పార్టీ శ్రేణులు జెండాలు, ప్లకార్డులతో ▶ 5లో

పనుల్లో వేగం పెంచకపోతే..
చర్యలు తప్పవు..

(మొదటిపేజీ తరువాయి)

వ్యక్తం చేశారు.

అత్యంత వెనుకబడిన, ఫ్లోరైడ్ బాధిత ప్రకాశం జిల్లా ప్రజలకు న్యాయం చేయాలంటే వెలిగొండ ప్రాజెక్టు పూర్తితోనే సాధ్యమవుతుందన్నారు. మూడు దశాబ్దాలు గడుస్తున్నా ఈ ప్రాజెక్టు పూర్తి కాకపోవడం పట్ల ఆయన అనేక సందర్భాల్లో సిఎం చంద్రబాబు ఆవేదన చెందారన్నారు. కూటమి ప్రభుత్వం ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు చెప్పారు. 2026లో ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రాజెక్టు పూర్తి చేయాల్సి ఉందన్నారు. ప్రభుత్వానికి వెలిగొండపై చిత్తశుద్ధి ఉన్నా.. ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపట్టిన ఏజెన్సీలకు, పర్యవేక్షించే అధికారులకు సకాలంలో పూర్తి చేయాలన్న బాధ్యత లేకపోవడం దారుణమన్నారు. వెలిగొండ పూర్తి కాకుండా జాతికి అంకితం చేసిన గత ప్రభుత్వం మాదిరిగా వ్యవహరించడం కాదని, ఇప్పుడు అలా వ్యవహరిస్తే కుదరదన్నారు. అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు మొద్దు నిద్ర వీడనాడాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి ఫీడర్ కెనాల్ మొత్తం 19వేల మీటర్ల పొడవులో 12 వేల మీటర్ల పొడవు లైనింగ్ పూర్తయినట్లు చెప్పారు. మిగిలిన ఏడు వేల మీటర్ల లైనింగ్ పూర్తికి నెలకు 600 మీటర్లు చొప్పున చేస్తేగానీ నిర్దేశిత గడువు 2026కు పూర్తి కాదన్నారు. కీలకమైన జంట సొరంగాలలో లైనింగ్, బెంచింగ్ తదితర అన్ని పనులు ప్రారంభించేందుకు, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేయాలని ఏజెన్సీతో పాటు అధికారులను ఆదేశించారు. రూ.456 కోట్లతో చేపట్టే ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు ఈ నెలలో ప్రారంభిస్తామన్నారు. వచ్చే సీజన్‌కు పూర్తి చేయమని నొక్కి చెప్పారు. అశ్రద్ధ చేసినా, నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ప్రాజెక్టు పనులను నిరంతరం పర్యవేక్షిస్తానని చెప్పారు.

మంత్రి నిమ్మల పర్యటనలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, యర్రగొండపాలెం టిడిపి ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, మార్కాపురం ఎఎంసి చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ప్రాజెక్ట్ సిఇ శ్యాంప్రసాద్, ఎస్ఈ అబుతాలేం, ఇఇ కష్ణారెడ్డి,రాజగోపాల్, మెగా ఇన్‌చార్జి కష్ణారెడ్డి, టిడిపి మండల కన్వీనర్ షేక్ మాబు, టిడిపి నాయకులు మల్లికార్జునరెడ్డి, కాశయ్య, దొడ్డా శేషాద్రి, చంటి, కొప్పుల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తుపాను తుడిచేసింది..

(మొదటిపేజీ తరువాయి)

నష్టం జరిగింది. ఈ నష్టాలను కేంద్ర బృందానికి జిల్లా అధికారులు నివేదించారు. అయితే ఇపుడు ఏ పనులు చేపట్టాలన్నా ఆయాశాఖల్లో నిధుల్లేవు. నిధుల కోసం అందరూ ఎదురుచూస్తున్నారు. నిధుల్లేకుండా పనులకు టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. ఒంగోలులో పోతురాజుకాలువ ఆధునీకరణ పెద్ద ఎజండా. దానికి ఇపుడు కనీసం రూ.200 కోట్లకుపైగానే అవసరం ఉంది. ఇదే నగరంలో ముంపునకు కారణం. దీని పూడికతీత పనులు అర్జెంటుగా చేపట్టాలి. రహదారులు నామరూపాల్లేకుండా దెబ్బతిన్నాయి. బ్రిడ్జీలపైనా గోతులుపడ్డాయి. ఎక్కడివక్కడే వదిలేశారు. మండలాలకు మధ్య ఉన్న రోడ్లు కూడా దారుణంగా దెబ్బతిన్నాయి. జాతీయ రహదారులే కోతలకు గురయ్యాయి. తక్షణం ముంపు సమస్యపైనా అధ్యయనం చేయాల్సి ఉంది. ఇప్పుడు రైతులు సాయం కోసం ఎదురుచూస్తున్నారు. అధికారులు నిధులు రాకుండా ఏ పనులు చేపట్టే పరిస్థితిలో కనిపించడంలేదు. ఈ తరుణంలో ఎమ్మెల్యేలు నిధులు కోసం సిఎం చంద్రబాబుకు మొరపెట్టుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తుందా? లేక కేంద్రం నుంచి వస్తాయని ఎదురుచూడాలా? అనేది తేలనుంది.

సవరణ

తేది:12-11-2025న ప్రజాశక్తి టాబ్లాయిడ్‌లో 8వ పేజీలో ప్రచురితమైన 'సమాజంలో మార్పు సహజం' శీర్షికన వచ్చిన వార్తలో యుటిఎఫ్, సిపిఎం ఆధ్వర్యంలో 'మారుతున్న సమాజం' అంశంపై స్టడీసర్కిల్ జరిగినట్లు పొరపాటున వచ్చింది. ఈ స్టడీసర్కిల్ యుటిఎఫ్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగిందని చదువుకోగలరు.

రైతాంగ వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

ప్రజాశక్తి-మార్కాపురం

కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వాలు రైతాంగాన్ని దెబ్బతీసేలా పాలన సాగిస్తున్నారని, రైతాంగ వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాల్సిన సమయం ఆసన్నమైందని ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్డే హనుమారెడ్డి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 26వ తేదీన మార్కాపురంలో భారీ ప్రదర్శన ఉంటుందని, ఆ తరువాత సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ధర్నా జరుగుతుందని చెప్పారు. సంయుక్త కిసాన్‌మోర్చా, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ నిరసనలో రైతులు భారీగా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు స్థానిక పూల సుబ్బయ్య శాంతి భవన్‌లో ఏపీ రైతు సంఘం నాయకులు దగ్గుపాటి సోమయ్య, పివి కొండయ్యల అధ్యక్షతన బుధవారం రైతు సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హనుమారెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడంలో విఫలమయ్యాయన్నారు. మోడీ ప్రభుత్వం రైతులను

మాట్లాడుతున్న వడ్డే హనుమారెడ్డి

దీవాలా తీసే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు మద్దతు ధర లేకపోవటం ప్రభుత్వాల చేతగానితనానికి నిదర్శనమన్నారు. సహకార సంఘాలను నిర్వీర్యం చేసే ప్రయత్నం ప్రభుత్వాలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ప్రభుత్వాల తీరును ఎండగట్టేలా గ్రామ గ్రామాన కరపత్రాలు, సదస్సుల ద్వారా ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ నెల 26న మార్కాపురంలో జరిగే నిరసన ప్రదర్శనలో భారీగా ప్రజలు, రైతులు పాల్గొనేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ రైతు సంఘం గౌరవ అధ్యక్షులు అందె నాసరయ్య, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి షేక్ ఖాశిం, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బాణాల రామయ్య, రైతు సంఘం సీనియర్ నాయకులు గాలి వెంకట రామిరెడ్డి, గిద్దలూరు, త్రిపురాంతకం, పెద్దదోర్నాల, పెద్దారవీడు మండలాల రైతు సంఘం అధ్యక్షులు డాకా పుల్లయ్య, సాంబశివరావు, డి తిరుపతిరెడ్డి, వి నాగేశ్వరరావు, మార్కాపురం రైతు సంఘం ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, రైతు సంఘాల కన్వీనర్ రామకృష్ణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డికెఎం రఫీ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **SHAIK SADIYA** (Old Name), **D/o. SHAIK NAZUMUDDIN** resident of D.No. 6-116(D), Sri Nagar 1st Line Extension, North Bypass Road, Ongole, Prakasam District- 523001, Andhra Pradesh. have changed my name as **(New Name) SHAIK HALIMAH SADIYAH, D/o. SHAIK NAZUMUDDIN.** Hence after my name is known as **(New Name) SHAIK HALIMAH SADIYAH, D/O. SHAIK NAZUMUDDIN**

అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు..

(మొదటిపేజీ తరువాయి)

చేశారన్నారు.అదే విధంగా సప్లిమెంటరీ ఎగ్జామ్స్ రాస్తున్న విద్యార్థుల నుండి, ప్రభుత్వ పరీక్షల ఫీజు నిబంధన ప్రకారం రూ.1200 లు బదులుగా రూ.1800లు వసూలు చేశారన్నారు. ఎన్ఎంఎంఎస్ సంబంధించి 39 మంది హైస్కూల్ నుండి విద్యార్థులకు దరఖాస్తు చేసుకున్నారు.అయితే నిబంధనల ప్రకారం ఎస్సీ ఎస్టీ విద్యార్థులు రూ.75, బీసీ విద్యార్థులు రూ.100 లు చెల్లించవలసి ఉన్నప్పటికీ, కాలేజీ ప్రిన్సిపల్ జనుముల సరళ, వైస్ ప్రిన్సిపల్ గుర్రం సామ్యూల్ జాన్ ఇరువురు కలిసి 39 మంది విద్యార్థుల నుండి తిరుగు రసీదు కూడా ఇవ్వకుండా రూ.300 చొప్పున వసూళ్లు చేసినారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న

చీరాల ఏపీ మోడల్ స్కూల్ ల్లో విద్యార్థులు ప్రైవేట్ హాస్టల్ తరహాలో ప్రిన్సిపల్ సరళ,వైస్ ప్రిన్సిపల్ ఇరువురు అధికంగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు.ఎగ్జామ్ ఫీజు రూ. 500 ఉండగా రూ.1000 రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. ల్యాబ్ మెయింటెన్స్, వివిధ కారణాలతో విద్యార్థుల వద్ద డబ్బులు వసూలు చేస్తూ విద్యార్థుల ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అధిక ఫీజులు ఎందుకు వసూలు చేస్తున్నారు అంటే ప్రశ్నించిన విద్యార్థులపై కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తూ ప్రాక్టికల్స్ లో మార్కులు తగ్గిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు విద్యార్థులు తమ దష్టికి తెచ్చారన్నారు. తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు ఏపీ మోడల్ స్కూల్ లో జరుగుతున్న అన్యాయాలపై పూర్తి విచారణ జరిపి విద్యార్థులకు న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న డీఈవో పురుషోత్తం, తాసిల్దార్ గోపికృష్ణ, మునిసిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు స్కూల్ ప్రాంగణంలో చేరుకొని విద్యార్థులతో వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఉన్నతాధికారులు, పోలీసులు విద్యార్థులకు న్యాయం చేస్తామని ధర్నా విరమించాలని కోరడంతో నిరసన ధర్నాను విద్యార్థులు విరమించారు.

అక్రమ వసూలు చేసిన వారిని సస్పెండ్ చేయాలి..
ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కుమార్

విద్యార్థుల వద్ద నిబంధనలకు మించి అక్రమంగా డబ్బులు వసూలు చేసిన స్కూల్ ప్రిన్సిపాల్ సరళ, వైస్ ప్రిన్సిపాల్ సామ్యూల్ జాన్ ఇద్దరి పై చర్యలు తీసుకోని జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే వారిని సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కుమార్ అన్నారు. విద్యార్థులకు సంరక్షణ గా నిలిచి నాణ్యమైన విద్యను అందించాల్సిన వత్తిలో ఉన్న ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్ ఇద్దరు విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తూ వారిని ఇబ్బందులకు గురి చేయటం సిగ్గుచేటు అన్నారు. పేదరికంతో ఉన్న తల్లిదండ్రుల వద్ద ప్రైవేటు మేనేజ్మెంట్ కళాశాల తీరిలో వేలకు వేలు వసూలు చేయడం దుర్మార్గమని తక్షణమే విద్యార్థుల వద్ద వసూలు చేసిన నగదును వెంటనే వారికి తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఈఓ కు వినతిపత్రాన్ని అందజేశారు.

విచారణ చేస్తున్నాం.. చర్యలు తీసుకుంటాం..
డిఈఓ పురుషోత్తం

ఏపీ మోడల్ ఇంటర్ కళాశాల విద్యార్థుల వద్ద ప్రిన్సిపాల్ సరళ వైస్ ప్రిన్సిపాల్ సామ్యూల్ జాన్ అడ్మిషన్లు, పరీక్షల ఫీజు పేరుతో నిబంధనలకు మించి అధిగా మొత్తంలో నగదు వసూలు చేసినట్లు విద్యార్థులు తమ దృష్టికి తీసుకువచ్చారని, దీనిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం అన్నారు. విద్యార్థులు చేసిన పలు ఆరోపణలపై పూర్తి వివరాలను సేకరిస్తున్నామని విద్యార్థుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు ఉన్నతాధికారుల ఆదేశాలతో చర్యలు తీసుకుంటామని అన్నారు.

మహారాజశ్రీ మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. 349/2023

కనమర్లపూడి మహానందేశ్వరరావు ...వాది

వర్సెస్

శ్రీరామ సుబ్బారాయుడు ... ప్రతివాది

టు,
శ్రీరామ సుబ్బారాయుడు, తండ్రి: వెంకటేశ్వర్లు,
ఎపిఎస్ఆర్‌టిసి డ్రైవర్, ఎంప్లాయి నెం: 627727,
ఆర్‌టిసి డిపో, కాలేజీ రోడ్డు,
మార్కాపురం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాను వాది, ప్రతివాదిపై ప్రామిసరి నోటు బాకీ రాబట్టు నిమిత్తం పై కోర్టులో దావా వేయగా ఎన్ని పర్యాయములు దావా సమనులు జారీ చేసిననూ ముట్టని కారణంగా కోర్టు వారు పేపరు ప్రకటన కొరకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున తేదీ: 02-12-2025వ తేదీ ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు కేసు తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా: 02-12-2025 **టి.శివప్రసాద్,**
అడ్వకేట్, మార్కాపురం.

<u>నోటీసు</u>
మహారాజశ్రీ మార్కాపురం ఆరవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం: 427/2025 ఇన్ ఓ.ఎస్. నెం: 6/2019

తొమ్మండ్రు చంద్రశేఖర్ ...పిటీషనర్/వాది

వర్సెస్

తొమ్మండ్రు మహాలక్ష్మి మరియు 11 మంది ఇతరులు ...రెస్పాండెంట్స్

టు,
సన్నిది హేమలత, భర్త: లేట్ రంగయ్య,
కంభం గ్రామం మరియు మండలం,
ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్, (8వ రెస్పాండెంట్స్)

పై నెంబరు దావాలోని షెడ్యూల్ ఆస్థిలో భాగ పంపిణీ నిమిత్తం పిటీషనరు/వాది దావా దాఖలు చేయగా సదరు దావా డిస్మిస్ ఫర్ డిఫాల్ట్ అయినందున, కేసు రెస్టోరేషన్ చేయమని కోరుతూ పిటీషనరు/వాది పై కోర్టులో, పై నెంబరు పిటీషన్ దాఖలు చేసినందున, మీకు పలుమార్లు నోటీసులు పంపగా, అవి మీకు ముట్టని కారణం చేత ఈ దినపత్రిక నోటీసు ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా 26-11-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో మీరు స్వయముగా గానీ లేక అడ్వకేట్ ద్వారా గానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమందు కేసు విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా: 26-11-2025, **సయ్యద్ అలీ జహీర్,**
పిటీషనరు అడ్వకేట్,
మార్కాపురం
ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
<u>I.A.No : 594/2024 IN</u>
<u>O.S.No: 239/2021</u>

ముల్లా ఖాదర్ బాషా ...పిటిషనర్/వాది

వర్సెస్

ముల్లా ఖాదర్ వలి మరియు వగైరాలు ...రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

<u>To,</u>
23వ రెస్పాండెంట్: పొదిలి వెంకట సుప్రజ,
తండ్రి వెంకటనారాయణ, విశ్వనాధపురం, పొదిలి,
ప్రకాశం జిల్లా.

పై నంబరు పిటిషన్‌లో మీ హాజరు నిమిత్తమై తేదీ:14-11-2025 న వాయిదా కలదు. కావున సదరు తేదీన మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట ఉదయం గం.10-30 ని.లకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలసినది. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడనని తెలుసుకొనవలెను.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులమేరకు)

వాయిదా తేదీ:14-11-2025. **ఇటు**
M. నాయబ్ రసూల్,
I. గౌతమి,
వాది తరపు అడ్వకేట్స్, పొదిలి,
ప్రకాశం జిల్లా, సెల్ :9949801007.

మహారాజశ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఒంగోలు
<u>IA NO 864/2023</u>
<u>IN</u>
<u>OS NO 1187/2022</u>

Between:
1. మేడ వరదరాజులు
2. తుమ్మలపెంట సత్యనారాయణ ...పిటీషనర్స్

మరియు

1. సింగోతు మస్తాన్
2. తేళ్ల నాగేశ్వరరావు ...రెస్పాండెంట్స్

<u>To,</u>
R2) తేళ్ల నాగేశ్వరరావు, తండ్రి నాగయ్య,
వయసు 65 సంవత్సరాలు, వ్యవసాయం,
R/o. దాసరి వారి పాలెం, నాగులుప్పలపాడు
మండలం, ప్రకాశం జిల్లా,

పై నెంబర్ పిటిషన్‌లో కోర్టు వారు మీకు నోటీసులు పంపగా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు కావున కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం తేది 20.11.2025 నకు వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం గం 10.30 నిమిషాలకు పై తెలిపిన కోర్టులో మీరు స్వయంగా గాని లేదా మీ ఏజెంట్ ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెయను లేనిచో కోర్టు వారు కేసును మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
CH. నాగేంద్రము,
అడ్వకేట్, ఒంగోలు.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
<u>ఇ.ఎ. 65/2025 ఇన్ ఇ.పి. 10/2024</u>
<u>ఇన్ ఓ.ఎస్. 7/2021</u>

మోదాల ప్రసాద్ ...క్లయిమ్ పిటీషనర్

వర్సెస్

1) బెల్లంకొండ విజయలక్ష్మి ...రెస్పాండెంట్/డి.హెచ్.ఆర్
2) మంచికంటి శ్రీనివాసరావు ...రెస్పాండెంట్/జె.డి.ఆర్

టు,
ఆర్-2: మంచికంటి శ్రీనివాసరావు,
తండ్రి: సుబ్బరాయుడు, బంగారం వ్యాపారం,
శ్రీ పద్మావతి జ్యువెలరీస్, డోర్ నెం: 6-41,
నక్కా వారి వీధి, బేస్తవారిపేట గ్రామం మరియు
మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఇ.పి.లోని షెడ్యూలు ఆస్థికి సంబంధించి వేలం వేయకుండా ఉండుటకు గానూ పై నెంబరు ఇ.ఎ.లోని క్లయిమ్ పిటీషనరు తనకు గల హక్కుల గురించి ఇ.ఎ. దాఖలు చేయగా మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనకుండా కాలాయాపన చేయుచున్నారు. కావున ఘనమైన కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా మీకు క్లయిమ్ పిటీషన్ నోటీసులు జారీ చేయమని ఆర్డర్ వేసియున్నారు. కావున వాయిదా 21-11-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా కానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమందు విమర్శచేసి తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా: 21-11-2025
ఎస్.వి.చలపతిరావు,
న్యాయవాది, మార్కాపురం.

సోషలిజమే మార్గం : సిపిఎం

ప్రజాశక్తి-చీమకుర్తి

ఆర్థిక దోపిడీ, సామాజిక పీడనల నుంచి విముక్తి పొందాలంటే సోషలిజమే మార్గమని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు తెలిపారు. స్థానిక పంగులూరి కష్ణయ్య భవనంలో అక్టోబర్ విప్లవ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు అధ్యక్షతన బుధవారం సభ నిర్వహించారు. సభలో మాబు మాట్లాడుతూ 1917 నవంబర్ 7న రష్యాలో రైతులు, కార్మికులు ఏకమై దోపిడీ శక్తులను తరిమికొట్టి కార్మిక వర్గ రాజ్యాన్ని స్థాపించినట్లు తెలిపారు. అప్పటి నుంచి దున్నేవాడిదే భూమి, తిండి, ఇల్లు, చదువు, ఆరోగ్యం అందరికీ హక్కుగా మారిందన్నారు. 8 గంటల పని దినాన్ని సాధించుకున్నట్లు తెలిపారు. దాని ప్రభావం ప్రపంచం వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీలు ఏర్పాటు చేసుకొని ఆయా దేశాలలో దోపిడీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు సాగించారని పేర్కొన్నారు. భారతదేశంలో కూడా ఆ స్ఫూర్తితో స్వాతంత్ర్య పోరాటంలోనూ కార్మిక, రైతు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారని తెలిపారు. ఆస్ఫూర్తితోనే 1949లో చైనాలో కూడా కష్టజీవుల రాజ్యాన్ని ఏర్పరచుకున్నట్లు తెలిపారు. నేడు ప్రపంచంలో చైనా ఉన్నతమైన శక్తిగా ఎదుగుతుందన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థకు కాలం చెల్లిందని పేర్కొన్నారు. ప్రస్తుతం సోషలిజమే నిజమైన మార్గమని యువత కోరు కుంటుందన్నారు. అమెరికాలో కాంతి రేఖ లాగా న్యూయార్క్ మేయర్‌గా జొహరాన్ మందాని ఎన్నిక కావడం మార్పులను తెలియజేస్తుందన్నారు. భారతదేశంలో మోడీ ప్రభుత్వం ఉదారవాద విధానాలను వేగంగా అమలు చేస్తుందన్నారు. ప్రజలలో వచ్చే అసంతప్తిని పక్కదారి పట్టించడానికి మత విశ్వాసాలు, జాతి, స్థానికేతరులు అన్న పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టే రాజకీయాలు ముందుకు తెస్తున్నారని విమర్శించారు. హిందుత్వ రాజకీయాలు, ఆచారాలు, సాంప్రదాయాల పేరుతో అణిచివేతను, వివక్షతను సమర్ధించే ప్రచారం ముమ్మరం చేస్తుందన్నారు. ఈ విధానాలను ప్రశ్నించే వారి మీద నియంతత్వానికి పాల్పడుతున్నారని పేర్కొన్నారు. భారత దేశంలో కష్టజీవులకు నిజమైన అభివద్ధి ఫలాలు అందే ప్రత్యామ్నాయ విధానాలను అమలు చేయగల ప్రభుత్వాలు రావాలన్నారు. కార్మిక హక్కులను,ప్రజాస్వామ్యాన్ని రక్షించే, సామాజిక న్యాయాన్ని, ఫెడరలిజాన్ని పరిరక్షించే శక్తులు బలపడాలన్నారు. ఇందుకోసం ప్రజలను సమీకరించే ఉద్యమాలు నిర్మించాలన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు పమిడి వెంకటరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ విధానాల అమలు చేయడంతో చిన్న చిన్న పరిశ్రమలు మూతపడుతున్నాయని తెలిపారు. వ్యవసాయ రంగం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందని పేర్కొన్నారు. చీమకుర్తిలో మైనింగ్ రాయల్టీ వసూలు ప్రైవేట్ సంస్థకు అప్పగించటం వల్ల చిన్న పరిశ్రమలు దివాలా తీసే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు తొట్టెంపూడి రామారావు, కుమ్మెత శ్రీనివాస్ రెడ్డి, శీలం ఆదినారాయణ,పి.సురేష్, నుగ్గ శ్రీను, కంకణాల వెంకటేశ్వర్లు, పమిడి రామారావు, పమిడి నరసింహారావు, నల్లూరి కష్ణయ్య, కొల్లూరు వెంకటేశ్వర్లు, ఇ. నాగయ్య, పి. ఏడుకొండలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు

నలుగురికి గాయాలు

ప్రజాశక్తి - మద్దిపాడు

ఆర్‌టిసి బస్సు లారీని ఢీ కొట్టడంతో నలుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని ఏడుగుండ్లపాడు వద్ద బుధవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ వెంకట సూర్య కథనం ప్రకారం.. ఉదయగిరి డిపోకి చెందిన బస్సు విజయవాడ నుంచి ఉదయగిరికి వెళ్తుంది. ఈ క్రమంలో ఏడుగుండ్లపాడు వంతెనపై ముందు వెళుతున్న లారీని ఢీకొట్టింది. దీంతో బస్సు డ్రైవర్ తో పాటు ముగ్గురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో ఒంగోలు వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సంతకాల సేకరణలో వైసిపి నాయకులు

సంతకాల సేకరణ

ప్రజాశక్తి సిఎస్‌పురం రూరల్

ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేట కరణకు నిరసనగా మండల పరిధిలోని వెంగనగుంట గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. వైసిపి నాయకులు ఇంటింటికీ తిరిగి సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా వైసిపి మండల అధ్యక్షుడు పాలుగుళ్ళ మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే విధంగా వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, మాజీ ఎంపీపీ భువనగిరి వెంకటయ్య, ఎంపీటీసీ బైరెడ్డి తిరుపతిరెడ్డి, మన్నెపల్లి పెద్దన్న, చెరుకుపల్లి రాధ కష్ణా రెడ్డి, చోడ వెంకట సుబ్బారెడ్డి, బసివి చంద్ర శేఖర్, చోడ సుధాకర్ రెడ్డి, దొడ్డి అశోక్ రెడ్డి, దుద్దిరెడ్డి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పుస్తకాలు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

పుస్తకాలు అందజేత

ప్రజాశక్తి- మద్దిపాడు

మద్దిపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు టైమ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామర్ పుస్తకాలు బుధవారం అందజేశారు. గత సంవత్సరం సైన్సు, లెక్కలు సబ్జెక్టులలో అత్యధిక మార్కులు సాధించిన ఇద్దరు బాలికలను గుంటూరు ప్రైవేట్ కాలేజీలో ఇంటర్మీడియట్ తమ సొంత ఖర్చులతో చదివిస్తున్నట్లు ఎన్‌ఆర్ఐ రవీంద్రబాబు తెలిపారు. ఈ ఏడాది కూడా 90 మార్కులు దాటిన బాలికలను చదివించే బాధ్యత తాము తీసుకుంటామని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. మాల్యాద్రి, ఫౌండేషన్ ప్రెసిడెంట్ గద్దె అపర్ణ, సభ్యులు మోపర్తి శేషగిరి, రామినేని శ్రీరంజని,ఉపాధ్యాయులు సుబ్బారావు, శ్రీనివాస రాయల్, ఝాన్సీ, మస్తాన్ బి, అమర్నాథ్ శ్రీనివాసరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నులు చెల్లించండి

ప్రజాశక్తి-టంగుటూరు

ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి గ్రామాభివద్ధికి సహకరించాలని జిల్లా పంచాయతీ అధికారి ఎం. వెంకటేశ్వరరావు తెలిపారు. మండల పరిధిలోని జమ్ములపాలెం పంచాయతీని బుధవారం సందర్శించారు. ఆన్‌లైన్ ద్వారా పనుల చెల్లింపుపై ప్రజలకు అవగాహన కల్పించారు. సచివాలయ సిబ్బందిని టీములుగా విభజించి ఇంటి పన్ను వసూలు వేగవంతంగా చేయాలని ఆదేశించారు. సిబ్బంది గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి పన్ను చెల్లింపు ప్రాముఖ్యతగురించి వివరించాలన్నారు. సైడు కాలువలను ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ప్రజల సహకారంతో జమ్ములపాలెం పంచాయతీ ని 100 శాతం పన్ను చెల్లింపు గ్రామంగా నిలపాలని డిపిఒ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ రామ సుబ్బారావు, పంచాయతీ సెక్రటరీ దారా వెంకటరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : టిడిపి

ప్రజాశక్తి -మద్దిపాడు

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, మందపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు, మంత్రి లోకేష్ సూచనలతో రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలతో సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్. విజయ్ కుమార్ నాయకత్వంలో మండల, క్లస్టర్, యూనిట్, అనుబంధ, గ్రామ, బూత్ కమిటీలను ప్రకటించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య చైర్మన్ మండవ జయంత్ బాబు,రాష్ట్ర టిడిపి నాయకులు అడకా స్వాములు, టిడిపి సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు, వడ్డంపూడి శ్రీనివాసరావు, దేవభక్తుని ప్రసాద్ రావు, మండవ గోపీచంద్, పెనుమాక సుధాకర్, నైనాల భావనారాయణ, అద్దేపల్లి భవాని, పోకూరి శ్రీనివాసరావు, రాయపాటి శ్రీనివాసరావు, కావూరి విజయ్ రాజు, గడ్డం రవి, రామకష్ణ, దాసరి రమేష్, నవ్వులూరి శివకష్ణ, గోరంట్ల చిరంజీవి, ముత్తనపల్లి రామలింగయ్య, అబ్బూరి శేషగిరిరావు, కడియాల రఘుబాబు, నరసింహారావు, పూనూరు సుబ్బారావు, లాలు, కుంచాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీని సన్మానిస్తున్న టిడిపి నాయకులు

నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

నాగయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి -హనుమంతునిపాడు : హనుమంతుని పాడు మండలం వీరరామపురం గ్రామానికి చెందిన కనిగిరి ఎఎంసి మాజీ డైరెక్టర్ కొండెపోగు రాబర్ట్ తండ్రి కొండెపోగు నాగయ్య అనారోగ్యంతో బుధవారం మృతిచెందారు. ఈ విషయం గురించి తెలుసుకున్న టిడిపి మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, ఎస్‌సి సెల్ అధ్యక్షుడు కత్తి తిరుపాలు, ఆర్గనైజింగ్ సెక్రటరీ చీకటి వెంకట సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, భూత్ కన్వీనర్ గాయం రామిరెడ్డి, సొసైటీ డైరెక్టర్ వేశపోగు రాజేష్, కోడలి దశరథ, గోన బర్ణభాస్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు వేల్పుల రాజశేఖర్ తదితరులు నాగయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు.కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

సంపద సృష్టికర్త చంద్రబాబు నాయుడు

రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య

ప్రజాశక్తి-కొండపి

రాష్ట్రానికి సంపదను సృష్టించడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే సాధ్యమవుతుందనిమారిటైం బోర్డుచైర్మన్ దామచర్ల సత్య తెలిపారు. స్థానిక కొండపి లోని సీతారామ కళ్యాణ మండపంలో నియోజకవర్గంలోని ఆరు మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ మరియు అన్ని పార్టీ విభాగాల కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దామచర్ల సత్య మాట్లాడుతూ పార్టీ గెలుపు కోసం కషి చేసిన వారికి పదవుల్లో సముచిత స్థానం కల్పించామని తెలిపారు. బావితరాల భవిష్యత్తు కోసం మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 18 గంటలకు అహర్నిలు కష్టపడి పనిచేస్తున్నారని తెలిపారు. అనంతరం టిడిపి టంగుటూరు మండల అధ్యక్షుడిగా చదలవాడ చంద్రశేఖర్, శింగరాయకొండ మండల అధ్యక్షుడిగా మించల బ్రహ్మయ్య, జరుగుమల్లి మండల అధ్యక్షుడిగా పోకూరి రవీంద్ర బాబు, పొన్నలూరు మండల అధ్యక్షుడిగా అనుమోలు సాంబశివరావు, కొండపి మండల అధ్యక్షుడిగా కొండ్రపాటి వసంత్ రాయుడు, మర్రిపూడి మండల అధ్యక్షుడిగా గోపిరెడ్డి శ్రీనివాసులు, ఇతర విభాగాల కమిటీ సభ్యుల చేత దామచర్ల సత్య ప్రమాణ స్వీకారం చేయించి అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ పరిశీలకులు స్వాములు, ఎఎంసి మాజీ చైర్మన్ రామయ్యచౌదరి, బత్తుల నారాయణస్వామి, నరసారెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

టిడిపి మండల అధ్యక్షుల చేత ప్రమాణం చేయిస్తున్న సత్య

వెల్లంపల్లిలో ఫాగింగ్

ప్రజాశక్తి-మద్దిపాడు

దోమల నివారణ కోసం చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచి అనిల్ అన్నారు. మండల పరిధిలోని వెల్లంపల్లి గ్రామంలో దోమల నివారణ కోసం బుధవారం ఫాగింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ దోమల నివారణకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపాఉఉ. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధవి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రావణ్ కుమార్, హెల్త్ సూపర్‌వైజర్ బాలకోటయ్య, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రైతు సంఘం అధ్యక్షుడు రాజమోహనరావు

గుంటూరు ఛానల్ పనులు ప్రారంభించాలి

ప్రజాశక్తి - పర్చూరు

ప్రభుత్వం భూసేకరణ చేసి గుంటూరు ఛానల్ పనులు వెంటనే ప్రారంభించాలని నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు కొల్ల రాజమోహనరావు ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక కొల్ల వారి కల్యాణ మండపంలో నల్లమడ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు తాగు, సాగునీటి కొరకు గత 80ఏళ్లగా గుంటూరు ఛానెల్ పర్చూరు వరకు పొడిగించాలని నల్లమడ రైతు సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వాలు మారుతున్నాయేతప్ప సమస్య పరిష్కారం కావడం లేదని చెప్పారు. నేటికీ చానల్ పొడిగింపు సమస్య పరిష్కారం కాకపోవడం దురదృష్టకరమని చెప్పారు. చానల్ పొడిగింపుకు గత ఆగస్ట్ నెలలో గుంటూరు జిల్లాలో మాత్రమే భూసేకరణకు నోటిఫికేషన్ విడుదల చేశారని తెలిపారు. బాపట్ల జిల్లాలో నోటిఫికేషన్ ఇచ్చి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్‌కు అనేకసార్లు విన్నవించామని అన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం ముందుకు రాకపోవడంతో ఈ ప్రాజెక్టు పెదనందిపాడు వరకే పరిమితం చేస్తారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. దీనిపై తదుపరి కార్యాచరణ రూపొందించి ముందుకు వెళ్ళాలని ప్రజలను కోరారు.

గోడ ప్రతులను ఆవిష్కరిస్తున్న నరేంద్ర వర్మ

14 నుండి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి - బాపట్ల

విజ్ఞానానికి నిలయాలైన గ్రంథాలయాలు పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ ఉత్సవాల గోడ ప్రతులు గ్రంథాలయం అభివృద్ధి కమిటీతో కలిసి ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి అంగలకుదురు శివాజీ గణేష్, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు చావల సుబ్రమణ్యం, కార్యదర్శి శేషాద్రి నాయుడు, అంబటి మురళి పాల్గొన్నారు.

సంతమాగులూరు : ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథపాలకులు బాదం విజయ భాస్కరరెడ్డి తెలిపారు. వారం రోజులపాటు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి 20న ముగింపు సమావేశంలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని తెలిపారు.

సభలకు అనుమతి లేదు

ప్రజాశక్తి - రేపల్లె

శాంతి భద్రతల దృష్ట్యా పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు హెచ్చరించారు. తన కార్యాలయంలో విలేకరులతో బుధవారం మాట్లాడారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపడితే చర్యలు తీసుకుంటామని అన్నారు. డీజేలు ఉపయోగిస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. నిత్యం రోడ్డు ప్రమాదాల నివారణకు విసృత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బ్లాక్ స్పాట్స్ గుర్తించామని తెలిపారు. జాతీయ రహదారులపై ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. పిల్లలు, మైనర్లకు, మద్యం మత్తులో వాహనాలు నడిపే వారికి వాహనాలు ఇస్తే వీరి వల్ల ప్రమాదాలు జరుగుతాయని అన్నారు.

డీఎస్పీ శ్రీనివాసరావు

జీవాల పెంపకందారులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - ముండ్లమూరు

మొంథా తుఫాన్ ప్రభావంతో వ్యాధులు ప్రబలి వందలాది జీవాలు మృత్యువాత పడటంతో పెంపకం దారులను ఆదుకోవాలని ఎపి గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం ప్రకాశం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సంఘం నాయకులు మండలంలోని భీమవరం, పూరిమెట్ల గ్రామాల్లో పర్యటించారు. నష్టపోయిన పెంపకం దారులను పరామర్శించారు. ఈ సందర్భంగా జీఎంపిఎస్ జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు మాట్లాడారు. తుఫాను దాటికి జీవాలకు కాలికుంటూ, మూతి జబ్బులు, పారుడు తదితర వ్యాధులు సోకి వందల జీవాలు మృత్యువాత పడ్డాయని అన్నారు. రూ.లక్షలు నష్టం జరిగిందని తెలిపారు. ఏ పెంపకం దారుడిని కదిల్చిన ఒక్కొక్కరివి 5 నుండి 10 జీవాలు చనిపోయాయని చెబుతున్నారని అన్నారు. రూ.లక్షలు ఖర్చుపెట్టి మందులు వాడిన ఫలితం ఉండటం లేదని వాపోతున్నారు. మరోకవైపు ప్రభుత్వం ఆర్‌ఎస్‌కెలలో తగినన్ని మందుల పౌడర్లు, పెయిన్ కిలర్స్, యాంటీ బయాటిక్స్ అందుబాటులో ఉంచక పోవడంతో ప్రైవేట్ మందులపైనే ఆధారపడాల్సిన పరిస్థితి వస్తున్నదని అన్నారు. ప్రభుత్వం మందుల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించి గ్రామాల్లో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించి జీవాలను కాపాడాలని కోరారు. అలాగే నష్టపోయిన పెంపకం దారులకు ప్రభుత్వం బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు ఇవ్వాలని కోరారు. ఉచితంగా భీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. చనిపోయిన ప్రతి జీవానికి రూ.10వేల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. స్థానిక నాయకులు గోగుల అనంత రాములు, సమ్మిని శ్రీనివాసరావు, వట్టిగర్ల పాములయ్య, చప్పరపు మధు, మీసాల గోపి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు తోట తిరుమలరావు

పేదల సొంతింటి కల నెరవేరుస్తాం

గృహ ప్రవేశం చేయిస్తున్న ఏలూరి సాంబశివరావు

గోపాపురంలో పక్కా గృహాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

'ప్రతి పేదవాడికి సొంతిల్లు' అనే ఎన్టీఆర్ ఆశయాన్ని కూటమి ప్రభుత్వం నెరవేర్చుతోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. సిఎం చంద్రబాబు దూరదృష్టితో కేవలం 16 నెలల్లోనే 3 లక్షల ఇళ్ల పూర్తి చేసి తాళాలు పేదలకు అందజేయడం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఇళ్ల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడం పేదల పట్ల ప్రభుత్వ అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. 2014-19 మధ్యలో చంద్రబాబు ప్రభుత్వం 12 లక్షల గృహాలు పూర్తి చేసి పేదలకు అందించిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు కేటాయిస్తూ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి స్థలం కల్పిస్తోందని అన్నారు. సొంత స్థలం ఉన్నా ఇల్లు నిర్మించుకోలేని పేదలకు రూ.4 లక్షల అందిస్తున్నామని తెలిపారు.

చీరాల : పేదల సొంతింటి కల సాకారమైందని ఎమ్మెల్యే కొండయ్య అన్నారు. పిఎం ఆవాస్ యోజన (అర్బన్) పథకంలో మన ఇల్లు మన గౌరవం స్థానిక 1వ వార్డు 300 కాలనీలో లబ్దిదారులకు గృహ ప్రవేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన లబ్దిదారులకు గృహ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రషీద్, మున్సిపల్ ఛైర్మన్ మించాల సాంబశివరావు, వైస్ ఛైర్పర్సన్ సుబ్బయ్య, అనపర్తి రత్నబాబు, కౌన్సిలర్లు సత్యానంద, పిక్కి నారాయణ, మస్తానరావు పాల్గొన్నారు.

బాపట్ల : పేదవారి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, గ్రామీణ అర్బన్ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా ఇళ్ళ నిర్మాణం చేపడుతుందని శాసన సభ్యులు నరేంద్ర వర్మ అన్నారు. మండలంలో గోపాపురంలో పిఎం ఆవాస్ యోజన గ్రామీణ అర్బన్ పథకం ద్వారా నిర్మించిన గృహాలను ఆయన ప్రారంభించారు. గ్రామంలో 46 గృహాలు మంజూరైనట్లు తెలిపారు. వాటిలో 23 పూర్తి కాగా రెండు గృహాలు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ డిఈ శ్రీనివాసరావు, తహశీల్దారు షేక్ సలీమా, హౌసింగ్ అధికారులు, టిడిపి మండల అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, ఆశీర్వాదం, శ్రీరామయ్య పాల్గొన్నారు.

పర్చూరు : కూటమి ప్రభుత్వంలో పేదల ఇంటికల సాకారమైందని ఏపీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సంసుద్దీన్ అన్నారు. పర్చూరులో నిర్మాణం పూర్తి చేసుకున్న ఇంళ్ల ప్రారంభోత్సవం బుధవారం చేశారు. మండలంలో 271 ఇళ్లు పూర్తయినట్లు హౌసింగ్ ఏఈ తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ విప్రద్యుమ్న కుమార్, హౌసింగ్ ఎఇ ఎం రామకృష్ణ, కార్పొరేషన్ డైరెక్టర్ కోడూరు శేష బ్రహ్మాచారి, ఎఎంసి డైరెక్టర్ బాబు పాల్గొన్నారు.

ఇంటి తాళాలు అందిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

లబ్ధిదారునికి తాళం అందజేస్తున్న పర్చూరు నాయకులు

వధూవరులకు వైసిపి నేతల ఆశీర్వాదం

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని పోలూరుకు చెందిన తెలగతోటి ప్రసాద్, కుమారి దంపతుల కుమారుడు తెలగతోటి ప్రదీప్ కుమార్, లూధియ వివాహానికి హాజరై నూతన వధువరులను వైసిపి మండలం కన్వీనర్ రావూరి వేణుబాబు ఆశీర్వదించారు. పోలూరి వైసిపి నాయకులు బిళ్ళా రంగయ్య, నల్లపునేని లక్ష్మయ్య, షేక్ బుడే, జాగర్లమూడి మాజీ సర్పంచ్ నక్కా పోతిరెడ్డి, సవరపు వందనం, పులగం చందు, గొర్రె సురేష్, బొందు ప్రకాష్, యన్నం శ్రీను పాల్గొన్నారు.


వధూవరులను ఆశీర్వదిస్తున్న వైసిపి నాయకులు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య

టిడిపి బలోపేతానికి కృషి చేయాలి

ప్రజాశక్తి - చీరాల

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లేందు, టిడిపి బలోపేతానికి నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులు కృషిచేయాలని చేయలని ఎమ్మెల్యే కొండయ్య కోరారు. స్థానిక తెలుగుదేశం క్యాంప్ ఆఫీస్‌లో నూతనంగా నియమితులైన సభ్యుల ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. టిడిపి పట్టణ అధ్యక్షునిగా దోగిపర్తి వెంకటసురేష్, వేటపాలెం అధ్యక్షునిగా గుత్తి సీతారామాంజనేయులు, చీరాల మండల అధ్యక్షుడిగా గంజి పురుషోత్తం బాధ్యతలు స్వీకరించారు. మునిసిపల్ ఛైర్మన్ మించాల సాంబశివరావు, ఎఎంసి ఛైర్మన్ కొత్తరపు జనార్ధన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు : స్థానిక ఎన్టీఆర్ పురవేదిక వద్ద తెలుగుదేశం నూతన కమిటీల సభ్యుల ప్రమాణ స్వీకారం నిర్వహించారు. సభలో శాసన సభ్యులు నక్కా ఆనందబాబు నూతన సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టిడిపి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో వేమూరు ఎఎంసి చైర్మన్ గొట్టిపాటి పూర్ణ కుమారి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెడ్‌పిటిసి నర్రా సుబ్బయ్య

గ్రామాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - నిజాంపట్నం

గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య అన్నారు. మండలంలోని అముదాలపల్లిలో నిజాంపట్నం, రేపల్లె ప్రధాన రహదారి నుంచి చింతరేవు వరకు మంత్రి అనగాని సత్యప్రసాద్, టీడీపీ నేత అనగాని శివప్రసాద్ చొరవతో రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభం ఏర్పాట్లను కాంట్రాక్టర్‌తో కలిసి పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యం అభివృద్ధి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని చెప్పారు. గ్రామీణ ప్రజల అవసరాలు, సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఈ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు పందరబోయిన శ్రీనివాసరావు, రోడ్డు కాంట్రాక్టర్ భాష పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయురాలిగా రెహానా

ప్రజాశక్తి - సంతమాగులూరు

ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల్లో మండలంలోని ఏల్చూరు జెడిపి హై స్కూలుకు చెందిన ఉర్దూ ఉపాధ్యాయని షేక్ రెహానా స్టేట్ బెస్ట్ టీచర్‌గా ఎంపికైంది. రాష్ట్ర ప్రభుత్వం ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులను అందించి ఘనంగా సన్మానించారు. రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖా మంత్రి ఫరూక్ అబ్దుల్లా చేతులు మీదుగా అవార్డును అందుకున్నారు. ఉత్తమ విద్యా బోధనతో పాఠశాలకు మంచి గుర్తింపు తెచ్చినందుకు ఆనందంగా ఉందని గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

కేక్ కట్ చేస్తున్న దృశ్యం

ఘనంగా రాఘవరెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుమారుడు, టిడిపి యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి జన్మదిన వేడుకలను మాగుంట అభిమానులు ఘనంగా నిర్వహించారు. రాంనగర్ 2వ లైన్‌లోని మాగుంట కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా బెజవాడ సురేష్ రెడ్డి పాల్గొని కేక్‌ను కోసి మాగుంట రాఘవ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. మాగుంట రాఘవ రెడ్డి భవిష్యత్తులో మరెన్నో పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం బైపాస్ రోడ్డులోని సమతా వద్ధాశ్రమంలో వృద్ధులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. తరువాత ఒంగోలు నగరంలోని నాలుగు అన్న క్యాంటీన్లలో సొంత నిధులతో పేదలకు బోజనాలు ఏర్పాటుచేశారు. కార్యక్రమాలలో బిసి సంక్షేమ సంఘం జిల్లా నాయకులు నరాల కృష్ణ యాదవ్, ఆవుల మహేష్ యాదవ్, పిడిసిసి బ్యాంకు మాజీ ఛైర్మన్ కండే శ్రీనివాసులు, బెల్లం సత్యనారాయణ, కుప్పా రంగనాయకులు, పాలపర్తి శ్రీనారెడ్డి పాల్గొన్నారు.

హెల్త్ చెకప్ క్యాంప్‌ను పరిశీలిస్తున్న డిటిసి సుశీల

అతి వేగంతో బస్సులు నడపొద్దు..

డిటిసి ఆర్.సుశీల

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

శీతాకాలం ప్రారంభమై నేపథ్యంలో పొగ మంచు కారణంగా డ్రైవర్లు అతి వేగంతో బస్సులు నడపరాదని ఉప రవాణా కమిషనర్ ఆర్.సుశీల ఆదేశించారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి ఆదేశాల మేరకు ఉప రవాణా కమిషనర్ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ క్యారేజీ బస్సులు, స్కూలు బస్సుల డ్రైవర్లకు రహదారి భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ఒంగోలు కిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో హెల్త్ చెకప్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి సుమారు 200 మంది బస్సు డ్రైవర్లు హాజరయ్యారు. కిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్లు హైదంవి, ఆప్తమాలజిస్ట్ డాక్టర్ రామాంజనేయులు, జనరల్ మెడిసిన్, సిబ్బంది షుగర్, ఈసిజి, బ్లడ్ టెస్ట్, కంటి పరీక్షలు నిర్వహించారు. కాంట్రాక్ట్ క్యారేజీ బస్సులు, స్కూలు, కళాశాలల బస్సుల డ్రైవర్లకు రహదారి భద్రతా నియమాలు, వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సమావేశంలో మోటార్ వాహన తనిఖీ అధికారులు కె రామచంద్ర రావు, ఏ. కిరణ్ ప్రభాకర్, ఎల్. సురేంద్ర ప్రసాద్, ఎన్.జగదీశ్, సహాయ మోటారు వాహన తనిఖీ అధికారులు కె.జయప్రకాష్, యు,. ధర్మేంద్ర, కిమ్స్ వైద్యులు పాల్గొన్నారు.

విద్య ప్రైవేటీకరణకు ప్రోత్సాహం

ప్రజాశక్తి-ఒంగోలుసిటీ

రాష్ట్రంలో విద్యా రంగాన్ని ప్రైవేటు వర్గాలకు అప్పగిస్తూ, ప్రభుత్వ విద్యను బలహీనపరచే చర్యలను కూటమి ప్రభుత్వం వేగవంతం చేస్తోందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర నాయకులు తీవ్రంగా విమర్శించారు. బుధవారం నాడు ఒంగోలులోని మాదాల నారాయణస్వామి భవనంలో జరుగుతున్న పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యవర్గ సమావేశాల సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కె. భాస్కర్, ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్‌కుమార్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను విస్మరించిందని, గత ప్రభుత్వ విధానాలనే కొనసాగిస్తోందని ధ్వజమెత్తారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్. రాజశేఖర్, ఎం. సునీల్, ఎన్. మహర్షి, సహాయ కార్యదర్శులు రాజేష్, వీరేంద్ర ప్రసాద్, రాంబాబు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల హక్కుల కోసం కృషి

ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మైనార్టీల సంక్షేమం, హక్కుల కోసం కృషి చేయాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దనరావు సూచించారు. రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యులుగా నియమితులైన షేక్ కఫిల్ బాషా బుధవారం మైనార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావును మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ నిష్పక్షపాతంగా అందరినీ కలుపుకొని పోతూ మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం కషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యులు షేక్ కఫిల్ బాషా, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పఠాన్ హనీఫ్ ఖాన్, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ అజీమున్నీసా, ఒంగోలు నగర మైనారిటీ సెల్ అధ్యక్ష కార్యదర్శులు షేక్ శిలార్, పఠాన్ నాయబ్, నియోజకవర్గ కార్యదర్శి షేక్ మున్నా పాల్గొన్నారు.



ఎమ్మెల్యే దామచర్లను సత్కరిస్తున్న మైనార్టీ నాయకులు

వేంపాడు వాసి మోహన్‌రావుకి డాక్టరేట్

ప్రజాశక్తి-ముండ్లమూరు

మండలంలోని వేంపాడు గ్రామానికి చెందిన యాళ్ల మోహన్ రావు డాక్టరేట్ అందుకున్నారు. కర్నూల్‌లోని రాయలసీమ యూనివర్సిటీలో జరిగిన నాలుగవ కాన్వొకేషన్‌లో మేనేజ్‌మెంట్ విభాగంలో 'అధ్యాపక వత్తిలో స్ట్రెస్ మేనేజ్‌మెంట్' అనే అంశంపై జరిపిన పరిశోధనకు గానూ ఈయనకు డాక్టరేట్ పట్టా ఇచ్చారు. మోహన్‌రావు గతంలో ఎన్టీఆర్ ట్రస్ట్ విద్యా విభాగానికి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా సేవలందించారు. ఈయన ఇప్పటివరకు ఏడు పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీలు పొంది.. విద్యలో ఆయనకున్న మక్కువను చాటారు. ఈయన ఎంఎస్సీ బోటనీ, ఎంఏ, సొసైయాలజీ, ఆంధ్రపోలజీ, ఎంబీఏ, బిఎడ్, ఎల్‌ఎల్‌బి.. మొదలగు కోర్సులు చేశారు. పిహెచ్‌డి అందుకున్న సందర్భంగా మోహనరావును వేంపాడు వెల్ఫేర్ డెవలప్ కమిటీ అభినందనలు తెలిపారు.

పిహెచ్‌డి పట్టా అందుకుంటున్న మోహన్‌రావు

16న పూలే నాటక ప్రదర్శన

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

బలహీన వర్గాలకు విద్య ద్వారానే సమాజ మార్పు సాధ్యమని నిరూపించిన సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిబా పూలే జీవితం ఆధారంగా రూపొందించిన నాటక ప్రదర్శనను ప్రజలు ఆదరించాలని ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ బోర్డు చైర్మన్ డా. నూకసాని బాలాజీ పిలుపునిచ్చారు. బుధవారం నాడు నగరంలోని భాగ్యనగర్‌లోని ఆయన కార్యాలయంలో జ్యోతిబా పూలే నాటక గోడ ప్రతులను ఆయన ఆవిష్కరించారు. ఈనెల 16వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు ఒంగోలు హైదరీ ఆఫీసర్స్ క్లబ్‌లో నాటక ప్రదర్శన జరుగనుందని తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డ్ తహసీల్దార్ కేఎల్ నరసింహారావు, మద్దినేని హరినాథ్, బంక చిరంజీవి, ఉన్న వెంకటశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది తక్కువ..పని ఎక్కువ..

- ఒంగోలు అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో ముఖ్యమైన పోస్టులు ఖాళీ
- పనిభారంతో సతమతమవుతున్న సిబ్బంది
- ప్రజలకు సేవలందించటంలో జాప్యం..

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు అర్బన్ రెవెన్యూ కార్యాలయానికి తహశీల్దార్‌గా రావాలంటేనే ఎవరైనా ఆందోళన చెందుతారు. ఇక్కడ పని భారం ఎక్కువగా ఉండటమే కారణం. దీనికి తోడు ఇక్కడ ముఖ్యమైన పోస్టులన్నీ ఖాళీగా ఉండటంతో ప్రస్తుతమున్న సిబ్బందిపై మరింత పనిభారం పెరుగుతోంది. ఫలితంగా ప్రజలకు అందించే సేవల్లో జాప్యం జరుగుతోంది.

ఒంగోలు అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో ముఖ్యమైన పోస్టులన్నీ ఖాళీగా ఉన్నాయి. ఇక్కడ పనిచేస్తున్న డిప్యూటీ తహశీల్దార్ ఉద్యోగోన్నతిపై త్రిపురాంతకం వెళ్లారు. అప్పటి నుంచి ఈ పోస్టు ఖాళీగా ఉంది. సీనియర్ అసిస్టెంట్, రీసర్వే డీటీ డిప్యూటేషన్‌పై వెళ్లారు. ఓ ఆఫీస్ సబార్డినేట్ కూడా డిప్యూటేషన్‌పై ముండ్లమూరు వెళ్లారు. సిబ్బంది లేకపోవడం వల్ల ఆర్‌టిఐ అర్జీలన్నీ పెండింగ్‌లో ఉంటున్నాయి. దీంతో పాటు ఆర్ఒఆర్, సివిల్ సప్లయి, హౌసింగ్ తదితర పనులు పెండింగ్ పడుతున్నాయి. సకాలంలో పనులు కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ తీవ్రమైన పని ఒత్తిడి కారణంగా గతంలో ఉన్న తహశీల్దార్ బదిలీ చేయించుకొని వెళ్లిపోయారు. దీంతో కొత్తపట్నం తహశీల్దార్ మధుసూదన్‌రావుకు ఉన్నతాధికారులు ఒంగోలు అర్బన్ తహశీల్దార్‌గా పోస్టింగ్ వేశారు. ఒంగోలు అర్బన్ కేంద్రం కావడంతో ఇక్కడి తహశీల్దార్‌కు ప్రోటోకాల్ పనిభారం కూడా ఎక్కువగా ఉంటోంది. మిగతా తహశీల్దార్ కార్యాలయాలతో పోలిస్తే ఇక్కడ కోర్టు కేసులు ఎక్కువ. దీంతో తహశీల్దార్ కోర్టు పనులపై ఎక్కువ రోజులు వెళ్లాల్సి వస్తోంది. తహశీల్దార్ ఎక్కువ రోజులు అందుబాటులో ఉండకపోవడం, డిప్యూటీ తహశీల్దార్ లేకపోవడంతో అర్జీలన్నీ పరిష్కారం కాక జనం ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి.. ఇక్కడ ఖాళీ పోస్టులు భర్తీ చేసి.. ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న మండవ మురళీకృష్ణ

మున్సిపల్ పాఠశాలకు

మినరల్ వాటర్ ప్లాంట్ వితరణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ షేక్ సర్దార్‌భాషా ఆధ్వర్యంలో ఒంగోలు భీమరాజువీధిలో గల మున్సిపల్ ప్రైమరీ పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్ అందించారు. ఈ సందర్భంగా సూర్య శ్రీ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకష్ణ వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు పరిశుభ్రమైన మంచినీరు అందించుటకు ట్రస్టు ద్వారా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో మానవత సేవా సంస్థ చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు, ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ భాషా మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నత్తల ఝాన్సీ రాణి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో నంబూరి శ్రీరాములు. టీచర్ అడుసుమల్లి అనిత. ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆలీబాబా. పివిఆర్ ప్రధాన ఉపాధ్యాయులు ఎం రాధిక తదితరులు పాల్గొన్నారు.

14 నుంచి సదరం స్లాట్ బుకింగ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వికలాంగుల వైకల్య నిర్ధారణకు సదరం స్లాట్ బుకింగ్ ఈ నెల 14 నుంచి ప్రారంభించనున్నట్లు డిస్ట్రిక్ సదరమ్ నోడల్ ఆఫీసర్ ఎంఎస్ నాయక్, ప్రోగ్రాం ఆఫీసర్ సూరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. 2025 నవంబర్, డిసెంబర్ నెలలకు గానూ సదరం స్లాట్ బుకింగ్ కోసం సమీపంలోని మీసేవ గ్రామ/వార్డ్ సచివాలయంలో స్లాట్‌లు బుక్ చేసుకోవచ్చన్నారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రులలో మంగళవారం నాడు శారీరక, మానసిక, బధిరులు, దష్టి వైకల్యం ఉన్నవారికి, ఏరియా ఆసుపత్రిలో శారీరక, దష్టి వైకల్యం కలిగిన వారికి, సిహెచ్‌సిలలో సోమవారం నాడు శారీరక వైకల్యం ఉన్నవారికి సదరం ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేందుకు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని తెలియజేశారు.

ఉద్రిక్తతల నడుమ ర్యాలీ

(మొదటిపేజీ తరువాయి)

చేరుకున్నారు. మున్సిపల్ గ్రౌండ్ నుంచి కలెక్టర్ కార్యాలయం వద్దకు ప్రదర్శనగా వెళ్లి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చేందుకు ఉపక్రమించారు. ఈ తరుణంలో రెండో పట్టణ సిఐ మేడికొండ శ్రీనివాసరావు పోలీస్ బలగంతో ర్యాలీని అడ్డుకున్నారు. దీంతో కొద్దిసేపు పోలీసులు ఆందోళనకారుల మధ్య వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి. దీంతో ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త తాము ఎటువంటి మైక్ డిజె వంటివి ఉపయోగించమని ప్రదర్శనగా వెళ్లి వినతిపత్రం అందిస్తామని నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. సీఐ ర్యాలీకి అనుమతి లేదంటూ అడ్డగించారు. దీంతో కార్యకర్తలు ముందుకు వెళ్లే ప్రయత్నం చేయగా సీఐ ఆందోళన కారులను తీవ్రంగా హెచ్చరించారు. 'ర్యాలీ వద్దు.. సెక్షన్ 353 పెడతా.. ఇదే మీకు చివరి ర్యాలీ అవుతుంది' అని నాయకులపై విరుచుకుపడ్డారు. పోలీస్ బెదిరింపులకు భయపడేది లేదంటూ ఉద్రిక్తల నడుమ కార్యకర్తలు నెల్లూరు బస్టాండ్ నుంచి కూటమి చర్యలను నిరసిస్తూ చర్చి సెంటర్ కు చేరుకున్నారు. దీంతో రవిబాబును సిఐ తమ వాహనంలో ఎక్కించుకొని చర్చి సెంటర్ వద్ద దింపేశారు. ఆందోళనకారులు చర్చి సెంటర్ వద్ద వైఎస్ విగ్రహం వద్ద నిరసనకు దిగారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ రద్దు చేయాలి, కూటమి ప్రభుత్వ చర్యలు నిరసిస్తూ నినదించారు. ఈ సందర్భంగా రవిబాబు మీడియాతో మాట్లాడారు. అనంతరం ఆర్ డిఒ కార్యాలయ ఏవో రఫీకి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఆ పార్టీ ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు వై వెంకటేశ్వర నాయుడు, నగర అధ్యక్షులు కటారి శంకర్‌రావు, కార్పొరేటర్ ఇమ్రాన్‌ఖాన్, కొత్తపట్నం ఎంపిపి అంజిరెడ్డి, మండల అధ్యక్షులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రాకారం నిర్మాణ స్థలం పరిశీలన

ప్రజాశక్తి అద్దంకి

మండలంలోని సింగరకొండ క్షేత్రంలో కొలువైన ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం నందు రాజగోపురాల నిర్మాణం, ప్రాకారం పునః నిర్మాణం నిమిత్తం స్మార్త ఆగమా సలహాదారుడు, టిటిడి దేవస్థానం ఆగమ సలహాదారులైన విజయభాస్కర శాస్త్రి దేవస్థానంను సందర్శించారు. వీటి నిర్మాణంలో సలహాలు సూచనలు ఇచ్చారు. దేవస్థానం గోశాల, కోనేరు నిర్మాణం, మరుగు దొడ్లు నిర్మాణం స్థలం సూచించారు. కార్యక్రమంలో దేవస్థాన పాలక మండలి చైర్మన్ చుండూరు మురళి సుధాకరరావు, ధర్మకర్తల మండలి సభ్యులు నూతి ప్రసాద్, చంద్రశేఖర్, సురేష్, వెంకటరత్నమ్మ, పద్మజ, నాగమ్మ, గోపి, ఆంజనేయులు, సుబ్బారావు, వేద పండితులు వంగల హరిశంకరరావు, ఆచార్యులు శ్రీరామ్ మూర్తి పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుపర్చేందుకు కృషి

ప్రజాశక్తి - కర్లపాలెం

గ్రామాల్లో పారిశుధ్యం మెరుగు పర్చేందుకు కార్మికులు కృషి చేయాలని ఎంపిడిఒ అద్దురి శ్రీనివాసరావు కోరారు. స్థానిక ఎంవి రాజుపాలెం హైస్కూలులో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. పారిశుద్ధ్య కార్మికులకు సూచనలు చేశారు. గ్రామాల్లోని ప్రజలు ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రం తోపాటు పరిసరాలు శుభ్రంగా ఉంచాలని అన్నారు. ప్రజలెవ్వరు వ్యర్ధాలను పరిసర ప్రాంతాల్లో నిల్వ ఉంచకుండ కార్మికులకు అందజేయాలని అన్నారు. పారిశుధ్య కార్మికులు నీరు నిల్వ వున్న ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లాలని అన్నారు. ప్రతి పారిశుధ్య కార్మికుడు నిబద్ధతతో పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ విజయశ్రీ, హెచ్ఎం పి విజయభాస్కరరెడ్డి పాల్గొన్నారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - రేపల్లె

వ్యవసాయ అధికారుల సూచనలు పాటించటం వల్ల రైతులకు అధిక దిగుబడులు వస్తాయని ఎఒ ఎ మహేష్ బాబు పేర్కొన్నారు. మండలంలోని అరవపల్లి, నల్లూరులో పొలం పిలుస్తుంది నిర్వహించారు. వివిధ ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతు విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలని చెప్పారు. ఇంకా 3500 మంది రైతుల నమోదు పెండింగులో ఉందని తెలిపారు. పిఎం కిసాన్ 185 మంది రైతులు అనర్హులుగా వచ్చినట్లు తెలిపారు. ఆయా రైతులు సరిచూసుకొని రైతు సేవ కేంద్రాల్లో వివరాలు తెలపాలని కోరారు. కార్యక్రమంలో ఎఇఒ సుమంత్, విఎఎ లక్ష్మణ సాయి, సుధీర్ పాల్గొన్నారు.

తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

ప్రజాశక్తి - కర్లపాలెం

ద్విచక్ర వాహనం నడిపేవారు, వెనకాల కూర్చునే వారిద్దరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపే డ్రైవర్ తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని ఎస్ఐ రవీంద్ర అన్నారు. కర్లపాలెం, బాపట్ల జాతీయ రహదారిలో వాహన తనిఖీ చేశారు. మద్యం తాగి వాహనాలు నడిపరాదని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, వాహనాలు ఇచ్చిన తల్లి దండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అతి వేగంగా వాహనాలు నడపటంతో అనేక ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయని అన్నారు. స్పీడుగా వాహనాలు నడపకుండా క్షేమంగా గమ్యం చేరుకోవాలని అన్నారు. సైలెన్సర్ తీసి శబ్దం చేస్తూ వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. వాహనాల పత్రాలు లేకపోతే అపరాధ రుసుం విధిస్తామని అన్నారు.

రైలు ఢీకొని వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని ఏల్చూరుకు చెందిన పోలిశెట్టి మహా లక్ష్మమ్మ (60) బుధవారం పల్నాడు జిల్లా నరసరావుపేట మార్కెట్ సెంటర్ సమీపంలో రైలు పట్టాలు దాటుతు ఉండగా రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మహా లక్ష్మమ్మ ఏల్చూరులో చిన్నపాటి బీడీ బంకు పెట్టుకొని జీవిస్తుంది. ఆమె భర్త రామారావు ఇదివరకే మృతి చెందాడు. ఆమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆ ఇద్దరికి వివాహమైంది. సరుకుల నిమిత్తం మార్కెట్ సెంటర్‌కు వెళ్లి తిరుగు ప్రయాణంలో రైల్వే అండర్ బ్రిడ్జి కింద లైన్ దాటుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. దీంతో ఏల్చూరులో విషాదఛాయలు అలుముకున్నాయి. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైద్య కళాశాల ప్రైవేటీకరణ మానుకోవాలి



బాపట్లలో వినతిపత్రం అందిస్తున్న కోన రఘుపతి

ప్రజాశక్తి - బాపట్ల

సిఎం చంద్రబాబు నాయుడు తమ పార్టీ నాయకులకు లబ్ధి చేకూర్చేందుకే రాష్ట్రంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణ పాట పాడుతున్నారని మాజీ శాసన సభ్యులు కోన రఘుపతి అన్నారు. వైద్య కళాశాలల ప్రైవేటు కరణకు వ్యతిరేకంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి తహశీల్దారు కార్యాలయం వరకు బుధవారం ర్యాలీ నిర్వహించారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిలుపు చేసి ప్రభుత్వమే నిర్మించాలని కోరుతూ డిటికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చిన్నిపోతుల హరిబాబు, కెవిఎన్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు జి చార్వాక, బిఎస్‌పి అధ్యక్షులు గుదే రాజారావు, ఎస్‌పి జిల్లా అధ్యక్షులు మేధా శ్రీనివాసరావు, కొచ్చర్ల వినయ్ రాజు, వైసిపి నాయకులు కొక్కిలిగడ్డ చెంచయ్య, ఎఎంసి మాజీ చైర్మన్లు గవిని కృష్ణమూర్తి, సీతారామిరెడ్డి, వైసిపి పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు, జోగి రాజా, కోకి రాఘవరెడ్డి పాల్గొన్నారు.

పర్చూరు : ప్రభుత్వం వైద్య కళాశాలల ప్రైవేటీకరణను తక్షణమే మానుకోవాలని వైసిపి ఇన్‌ఛార్జి గాదె మధుసూదనరెడ్డి కోరారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. స్థానిక బొమ్మల సెంటర్‌లోని వైఎస్ఆర్, అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు సమర్పించి నివాళులర్పించారు. తహశీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దారు బ్రహ్మయ్యకు అందజేశారు. కార్యక్రమంలో వైసిపి కన్వీనర్ కటారి అప్పారావు, రావూరి వేణుబాబు, జంపని వీరయ్య చౌదరి, వై హరిప్రసాదు, ఎం రాఘవయ్య, కొల్లా శ్రీహరి పాల్గొన్నారు.

అద్దంకి : వైసిపి ఇన్‌ఛార్జి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ ఆహ్వానం మేరకు వైద్య కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ ప్రజా ఉద్యమంలో భాగంగా పట్టణంలోని భవాని సెంటర్ నుండి తహశీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. వైసీపీ అధికార ప్రతినిధి ఆరె శ్యామల, పార్లమెంట్ పరిశీలకులు, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు పాల్గొన్నారు.

చీరాల : కూటమి ప్రభుత్వం వైద్య కాలేజీలు ప్రైవేటీకరణ చేయాలన్న నిర్ణయానికి వ్యతిరేకంగా వైసిపి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక ముక్కోణం పార్క్ సెంటర్ నుండి ఆర్డీఒ కార్యాలయం వరకు ర్యాలీ చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో వైసిపి పరిశీలకులు మోదుగుల బసవపునారెడ్డి, చీరాల, వేటపాలెం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమృతలూరు : ప్రభుత్వ వైద్య కళాశాలలు పిపిపి విధానంలో నిర్మాణం చేస్తే మధ్యతరగతి, పేదవారికి నాణ్యమైన వైద్యం అందని ద్రాక్షేనని వైసిపి ఇన్‌ఛార్జి వరికోటి అశోక్ బాబు అన్నారు. వైద్య కళాశాల ప్రైవేటీకరణకు నిరసనగా ర్యాలి చేశారు. తొలిత దళితవాడలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పించారు.

యద్దనపూడి : వైసిపి కన్వీనర్ రావూరి వేణు బాబు ఆధ్వర్యంలో పర్చూరులో జరిగిన వైసిపి నిరసన కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్ళారు. యద్దనపూడి నుండి బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు నల్లపనేని లక్ష్మినారాయణ, బుడే, ప్రకాష్, యన్నం శ్రీను, ఎంపిపి కుమారుడు పులగం చందు, వందనం, గొర్రె సురేష్, రాయి కోటయ్య పాల్గొన్నారు.

రేపల్లె : ప్రభుత్వ వైద్య కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వైసిపి ఇన్చార్జ్ డాక్టర్ గణేష్ డిమాండ్ చేశారు. పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆర్డీఒ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు చిమటా బాలాజీ, చిత్రాల ఓబేదు, గోపి, పద్మ, సూరి, చదలవాడ శ్రీనివాసరావు, కృష్ణారెడ్డి, కరేటి శేషగిరిరావు పాల్గొన్నారు.

రేపల్లెలో వినతి పత్రం అందజేస్తున్న డాక్టర్ గణేష్

అధికార పార్టీ నేతల కనుసన్నల్లో రెవెన్యూ పాలన

- విమర్శల పాలవుతున్న రెవన్యూ అధికారులు
- కార్యాలయ పనివేళల్లో కాలక్షేప పనులు
- కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ప్రజలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలో రెవిన్యూ వ్యవస్థ గాడి తప్పింది. తహశీల్దారు కార్యాలయంలో ఏ పని కావాలన్నా అధికార పార్టీ నేతలు చెబితేనే జరిగే పరిస్థితి ఏర్పడింది. మండల మెజిస్ట్రేట్‌గా తీసుకోవలసిన నిర్ణయాలు కూడా తీసుకోవటానికి సాహసించలేకపోతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. విఆర్ఒలు సైతం అధికార పార్టీ నేతల కనుసన్నల్లోనే పనిచేసే దుస్థితి ఏర్పడింది. మండలంలో ప్రతి గ్రామంలో పాస్ పుస్తకాలు, 1బి, అడంగల్ తోపాటు, సర్వే ఇతర కార్యకలాపాలు చేయటానికి భట్టిప్రోలు ముఖ్యనాయకులు చెబితేనే పనులు జరిగే పరిస్థితి నెలకొంది. అందుకు భిన్నంగా అదికారులెవరైన వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఆ నేత హుకుం జారీ చేసినట్లు తెలిసింది. ఒక దశలో తహశీల్దారు నుండి విఆర్ఓ, సిబ్బందిపై కూడా ఒక ఉన్నతాధికారి ఆదేశించే విధంగా నాయకుల నుండి ఆదేశాలు రావడమే కాక బెదిరింపులు కూడా వస్తున్నట్లు పలువురు సిబ్బంది నుండి వినిపిస్తోంది. రెవెన్యూ వ్యవస్థలో పని సక్రమంగా జరిపించడానికి ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలు అమలు చేయడానికి ఏదైనా జాప్యం జరిగినా, తప్పులు దొర్లినా ఆర్‌డిఒ లేదా కలెక్టర్ నుండి ఒత్తిడి వస్తూ ఉంటుంది . కానీ తహశీల్దారు కార్యాలయంలో మాత్రం అందుకు భిన్నంగా అధికార పార్టీ నేతలే స్వయంగా ఆదేశాలు ఇస్తూ అధికారులను నియంత్రిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఆయన ఆదేశాలు ఖాతరు చేయకపోతే అట్టి వారిని ఉద్యోగం నుండి తొలగించటమో లేక ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయటం వంటి బెదిరింపులు వస్తుంటాయని పలువురు రెవెన్యూ అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనల కారణంగా కార్యాలయంలో జరుగ వలసిన పనులకు సంబంధించి ఫైళ్ల రూపంలో పేరుకుపోయాయని స్పష్టం అవుతుంది. వీరి ఇరువురు గతంలో వివిధ సంక్షేమ శాఖల్లో పని చేసిన వారు కావటంతో వీరికి అవగాహన గాని, సంబంధం గానీ లేని రెవెన్యూ శాఖలో పనిచేయటంతో పనులు నిలిచిపోతున్నట్లు ఆరోపిస్తున్నారు.

కార్యాలయంలో ఫోన్లు చూసుకుంటున్న తహశీల్దారు, డిటి

వసూళ్లు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి

తహశీల్దారు కార్యాలయంలో గత రెండు నెలలుగా రైతుల నుండి వస్తున్న దరఖాస్తులపై ఎలాంటి పనులు పూర్తి కాకపోయినా వారి నుండి వసూళ్లు అధిక మొత్తంలోనే సేకరిస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. కార్యాలయం పూర్తిగా అవినీతికి అడ్డాగా మారిందనే ఆరోపణలకు అధికారులే సమాధానం చెప్పాలి. అడ్డగోలుగా చేస్తున్న వసూళ్ల కారణంగా రైతులు కార్యాలయానికి రావడానికి కూడా జంకుతున్నట్లు తెలుస్తోంది. పాస్ పుస్తకం, వన్ బి, అడంగల్ వంటి పనుల కోసం ఒక్కొక్క రైతు నుండి రూ.3 వేల నుండి రూ.7వేల వరకు తీసుకుంటున్నట్లు రైతులు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. తహశీల్దారు మాత్రం తనకు ఎలాంటి ప్రోటోకాల్‌ను విఆర్ఒలు పాటించడం లేదని, తన మంచినీళ్లు తానే తెచ్చుకుంటున్నట్లు చెప్పడం కొసమెరుపు. కానీ విఆర్ఒలు మాత్రం ప్రతి నెల తహశీల్దారు, ఆర్‌డిఒ కార్యాలయానికి ప్రోటోకాల్ పాటిస్తూ రూ.3వేల నుండి రూ.5వేల చొప్పున మామూళ్లు ఇవ్వక తప్పడం లేదని, అయినప్పటికీ తనపై ఆరోపణలు చేయడం సరికాదని వాపోతున్నారు.

సమయపాలన లేని అధికారుల తీరు

తహశీల్దారు, డిప్యూటీ తహశీల్దారు ఇరువురు విధులకు రావటానికి ఎలాంటి సమయపాలన కనిపించడం లేదు. ప్రతి రోజు 11 నుండి 12 గంటల వరకు కార్యాలయానికి హాజరవుతూ ఒక్కోరోజు వివిధ రకాల పనులు ఉన్నాయన్న సాకుతో 4 లేదా 5గంటలకే ఇరువురు వెళ్లిపోతూ ఉంటారు. వీరు ఇరువురు భార్య, భర్తలు కావడం, గుంటూరులో నివాసం ఉంటూ భట్టిప్రోలుకు వచ్చి వెళ్లడానికి సమయం సరిపోతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఎవరైన అడిగితే ఆర్‌డిఒ, కలెక్టర్ కార్యాలయాల్లో పనులపై వెళుతున్నట్లు చెబుతుంటారని వ్యాఖ్యానిస్తున్నారు. మరికొన్ని నెలల్లో తహశీల్దారు ఉద్యోగ విరమణ చేయనున్న దృష్ట్యా కార్యాలయంలో ఎలాంటి పనులు చేయకుండా కాలయాపన చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా వీరిరువురు డిప్యూటీ తాసిల్దారులే కావడం గమనార్హం. పరిస్థితి ఇలాగే కొనసాగితే వివిధ రకాల ఫైళ్లు పేరుకుపోయి రైతులు, ప్రజలు ఇబ్బందులు పడే ప్రమాదం ఉంది. ఉన్నతాధికారులు దృష్టిచారించి తహశీల్దారు కార్యాలయంలో అనిచ్చితిపై చర్యలు తీసుకుని రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని నూతలపాడు, పర్చూరు గ్రామాల్లో పిడిసిసి బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై బుధవారం కళాజాత నిర్వహించారు. ఒంగోలు పిడిసిసి బ్యాంకు చైర్మన్ కె సీతారామయ్య, సిఇఒ డివి శర్మ, ముఖ్య కార్య నిర్వాహణాధికారి ఆదేశాల మేరకు నాబార్డ్ ఆర్థిక సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత నిర్వహించినట్లు కళాకారులు ఎడవల్లి వీరయ్య, ఎడవల్లి నాగేంద్ర తెలిపారు. ఈ కళాజాతలో పిడిసిసి బ్యాంకు ప్రజలకు అందిస్తున్న సేవలు, లాకర్ సదుపాయాలు, ఇతర రుణ సదుపాయాల గురించి వివరించారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ విశ్వేశ్వరరావు, సూపర్డెంట్ శ్రీనివాసరావు పాల్గొన్నారు

పరీక్షలు సమర్ధవంతంగా నిర్వహించాలి

ప్రజాశక్తి - సంతమాగులూరు

10వ తరగతి పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించాలని అసిస్టెంట్ కమిషనర్ కె శివకుమార్ హెచ్ఎంలకు సూచించారు. మండలంలోని సంతమాగులూరు ఉన్నత పాఠశాల, బాలాజీ హై స్కూల్, ఏల్చూరు, మక్కెనవారిపాలెం జడ్పీహెచ్ హైస్కూల్ నందు పరీక్షలు జరిగే గదులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఇఒ డి దినేష్ కుమార్, హెచ్ఎంలు పి సుధారాణి, కె మాధవి, ఎస్‌కె కాసింసైదా పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రంలో అసిస్టెంట్ కమిషనర్ శివకుమార్

ప్రజాశక్తి
గురువారం 13 నవంబర్ 2025

హాస్టళ్లలో ఆహార తనిఖీలు

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, రేషన్ దుకాణాలను రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు దేవి బుధవారం పరిశీలించారు. చక్రాయపాలెం రేషన్ దుకాణాన్ని తనిఖీ చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులంలో ఇంటర్మీడియట్ విద్యార్థినులతో వసతులు, భోజనం గురించి మాట్లాడారు. విద్యార్థినులు సంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టల్లో వంటశాల, స్టోర్ రూం పరిశీలించారు. ఆమె వెంట పౌరసరఫరాల అధికారి బాషా, డిస్టిక్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రకాశరావు, ఎఎస్‌డబ్ల్యుఒ యువ స్వరూప, ఎబిసి వెల్ఫేర్ ఆఫీసర్ ప్రభావతి, ఎంఇఒ కెవి శ్రీనివాసరావు, అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపాల్ చాముండేశ్వరి పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తం

ప్రజాశక్తి - బాపట్ల

ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రుల మొబైల్ ఫోన్స్‌లో శక్తి యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలని రూరల్ ఎస్ఐ ఎం శ్రీనివాసులు సూచించారు. ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు డిఎస్పి జి రామాంజనేయులు ఆధ్వర్యంలో శక్తి బృందం సభ్యులు మండలంలోని అప్పికట్ల జడ్పీ హైస్కూల్లో శక్తి యాప్ అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. బాలికలు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చెప్పే మంచి మాటలను గౌరవించాలని అన్నారు. ఈ సందర్భంగా శక్తి యాప్ గోడప్రతులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం యువి సుధారాణి, హెచ్‌సి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, కుటుంబరావు నాయక్, పిసి నారాయణమ్మ, వేణుబాబు, జిలాని, శివకుమారి పాల్గొన్నారు.

వేగవంతంగా భూసేకరణ చర్యలు

ప్రజాశక్తి - బల్లికురవ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సోలార్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌కు అవసరమైన భూముల రికార్డులను రైతుల నుండి సేకరించే పనిని వేగవంతం చేయాలని ఆర్డీఒ చంద్రశేఖర్ నాయుడు అధికారులను ఆదేశించారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో రెవెన్యూ రికార్డులు పరిశీలించారు. సంతమాగులూరు, బల్లికురవ మండలాల్లో ఏర్పాటు చేయనున్న సోలార్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ భూముల వివరాలపై తహసీల్దారులతో చర్చించారు. 1600 ఎకరాలు అవసరమవు తాయని, మొదటి దశలో 850 ఎకరాలు గుర్తించామని, రైతులకు రూ.18 లక్షల చొప్పున నష్ట పరిహారం ఇచ్చేందుకు రైతులతో ఒప్పందం చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ ద్వారా సంబంధిత రైతులకు చెక్కులు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయాల్సి ఉందని తెలిపారు. రెండో దశలో మరో 800 ఎకరాలు సేకరించాల్సి ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మాగులూరు రమేష్ బాబు, బల్లికురవ, సంతమాగులూరు తహశీల్దార్లు నాయక్, కె రవిబాబు, డిటి ప్రహర్ష, ఆర్ఐ పోతురాజు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు ఇకెవైసి చేయాలి

ప్రజాశక్తి - అద్దంకి

ఉపాధి హామీ పథకంపై ఎంపిడిఒ వరూధిని సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. ఫీల్డ్ అసిస్టెంట్స్, ఉపాధి సిబ్బందితో జాబ్ కార్డులున్న కూలీలకు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించాలని అన్నారు. జాబ్ కార్డుతో ఆధార్ అనుసంధానం చేయించాలన్నారు. జాబ్ కార్డులున్న వారంతా అనుసంధానం చేస్తేనే పనిలోకి వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. మండలంలో నెల రోజుల నుండి ఇకెవైసి చేస్తున్నట్లు తెలిపారు. 18,112 మంది ఈకేవైసీ చేయించాల్సి ఉండగా ఇప్పటికే 15,208 చేసినట్లు తెలిపారు. మిగిలిన 2879 చేయాలని అన్నారు. పచ్చాకు, ప్రత్తి తీయడం, బేల్దారులు పనులుకు ఇతర ప్రాంతాలకు వెళ్లారని తెలిపారు. వీరందరికీ ఈకేవైసీ చేయకపోతే వాళ్ల పేర్లు డిలీట్ అయ్యే ప్రమాదం ఉందన్నారు. మండలంలో హార్టికల్చర్ 40 ఎకరాలు ఉందని అన్నారు. రైతులందరు ఫిట్టింగ్ ప్లాంటింగ్ చేయించుకుంటే మెయింటినెన్స్ ఇవ్వడానికి అవకాశం ఉంటుందన్నారు. మురుగు గుంటలు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం రూ.6వేలు ఇస్తుందన్నారు. గ్రామంలో ఎంతమందికైనా ఎన్ని కుటుంబాలకైనా ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో రైతులు ఎరువు దిబ్బలు కోసం గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, దీనికి ఉపాధి హామీ పథకం కొలతలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆర్థిక సహాయం అందిస్తారని అన్నారు.

ఎకరాకు రూ.50 లక్షల పరిహారం ఇవ్వండి

మాట్లాడుతున్న ఆర్డీఒ చంద్రశేఖర్ నాయుడు

ప్రజాశక్తి - పంగులూరు

తమకు జీవనాధారమైన పంట భూములు జాతీయ రహదారి నిర్మాణానికి కోల్పోతున్నామని, సహృదయంతో ఆలోచించి రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎకరాకు రూ.50 లక్షల నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని చీరాల ఆర్డీఒ చంద్రశేఖర్ నాయుడును రైతులు కోరారు. బెంగళూరు, విజయవాడ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్వాసితుల అభ్యంతరాలు తీసుకునేందుకు మంగళవారం ముప్పవరం పంచాయతీ కార్యాలయం వద్ద రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ 2వ విడత 1.58 ఎకరాలకు నోటిఫికేషన్ విడుదల చేశామని, ఇందులో భూములు కోల్పోయిన రైతులేమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తరతరాలుగా తమకు జీవనాధారం ఈ భూములేనని తెలిపారు. ఇప్పుడు ఆ భూములు కోల్పోవడంతో తమ జీవనాధారం పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందువలన ప్రభుత్వమే తమను ఆదుకోవాలని కోరారు. అనంతరం ఆర్డిఓ రైతుల నుండి అభ్యంతరాలు స్వీకరించారు. ముప్పవరం గ్రామస్తులు మాట్లాడుతూ హైవే పక్కన సాయిబాబా గుడి దగ్గర నుండి ఫ్లైఓవర్ వరకు సర్వీస్ రోడ్డులో వర్షం కురిసినప్పుడు నీరు నిలబడి రాకపోకలకు ఇబ్బందిగా ఉందని తెలిపారు. వాహనాలు వెళ్ళటానికి కూడా ఇబ్బందిగా ఉందని తెలిపారు. గ్రామంలోని శివాలయం దగ్గర కూడా వర్షం కురిస్తే నీరు వచ్చి చేరుతుందని, గుడి దగ్గరికి వెళ్లాలంటే ఇబ్బందిగా ఉందని తెలిపారు. సమావేశంలో తహశీల్దారు సింగారావు, ఎన్‌హెచ్ఐ ఎఇ హసన్, రైతులు కుక్కపల్లి ఏడుకొండలు, జాగర్లమూడి మహేష్, ఆంజనేయులు, గరిమిడి జగన్మోహనరావు పాల్గొన్నారు.

రోడ్డు పాలైన రాగి పిండి, చిక్కీ ప్యాకెట్లు

తమవి కాదంటున్న ఐసిడిఎస్ అధికారులు

రోడ్డు పక్కన పడేసిన చిక్కీ ప్యాకెట్లు

ప్రజాశక్తి - ఇంకొల్లు

ప్రభుత్వం చిన్నపిల్లలు, గర్భవతులు, విద్యార్థులకు ఇచ్చే బలమైన ఆహార ప్యాకెట్లు రోడ్డు పక్కన దర్శనమిస్తున్నాయి. ఇంకొల్లు, కడవకుదురు రోడ్డు పక్కన పడేసి కనిపించాయి. ఎపి పాఠశాల విద్య, గర్భవతులు, బాలింతలు, చంటి బిడ్డలకు ఇచ్చే ఐసిడిఎస్‌కు సంబంధించిన ఆహార ప్యాకెట్లు రోడ్డు మార్జిన్‌లో పడేశారు. వీటిపై 2020 డిసెంబర్ 23 తేదీ కనిపిస్తుంది. అంటే గత వైసీపి ప్రభుత్వానికి సంబంధించినవి ఉన్నవి. ప్రస్తుత కూటమి ప్రభుత్వం వచ్చాక 2025 ఆగష్టు 25 తేదీ కొన్నింటిపై ఉంది. వీటిని నెల్లూరులో తయారు చేసినట్లు లైసెన్స్ నెంబరు ఉన్నది. కొన్నింటిపై ఎపి ఐసిడిఎస్ ప్రభుత్వం అని, రాగి పిండి, అటుకుల ప్యాకెట్లపై ముద్రించి ఉంది. కడవకుదురు రోడ్డు నిత్యం వివిధ వాహనదారులతో పాటు పాదచారులతో రద్దీగా ఉంటుంది. ఊరు దాటిన తరువాత వెంకటేశ్వర కాలనీ సమీపంలో పడేసి ఉన్నాయి. ఈ విషయం బయటకు వచ్చిన తరువాత అంగన్వాడి సూపర్వైజర్, కార్యకర్తలు పరీక్షించి తమవి కావని తెలిపారు. ఇదే విషయాన్ని హై స్కూల్ ఎంఈఓ ఆఫీస్ సిబ్బంది దృష్టికి తీసుకుపోవుగా వారు పరిశీలించి వీటిపై ప్రత్యేకంగా ఐసిడిఎస్ అని, రాగి పిండి ప్యాకెట్లు, అడుగుల ప్యాకెట్లుపై ఉన్నవని, డైపర్లు కూడా ఉన్నదని, కోడిగుడ్డు అట్టలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అందరికీ సరఫరా చేసే కాంట్రాక్టర్ ఎపి ప్రభుత్వం తరపున ఏరియాకు ఒకరే ఉంటారని తెలిపారు. ఇవి పాఠశాలకు సంబంధించినవి కావని తెలిపారు.

ఉద్యాన పంటలకు ప్రభుత్వ రాయితీ

ప్రజాశక్తి - అద్దంకి

కొబ్బరి సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తున్నట్లు ఉద్యాన అధికారిణి ఎస్ దీప్తి తెలిపారు. మండలంలోని మైలవరం, ఉప్పలపాడు గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఎఇఒ కోటేశ్వరరావు, విఎఎలు పవన్, సాయి పాల్గొన్నారు.

పంగులూరు : వ్యవసాయంలో అధునాతన పద్ధతులు అవలంబించడం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందవచ్చని ఎఒ డి సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని అలవలపాడు జాగర్లమూడి వారి పాలెం గ్రామాల్లో రైతులతో సమావేశాలు నిర్వహించారు. కార్యక్రమంలో విఎఎ చినబాబు, గోపి కిరణ్ పాల్గొన్నారు.

యద్దనపూడి : మండలంలోని చిమటావారిపాలెం, వింజనంపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఎడిఎ బిపి ప్రవీణ మాట్లాడారు. రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలని చెప్పారు. కార్యక్రమంలో ఎఒ కుమారి, విఎఎ జిలాన్, గ్రామ పెద్దలు గండు వీర శంకర్రావు, వజ్జా సుబ్బరామయ్య, కోడూరి నాగరాజు పాల్గొన్నారు.

పశు ఆరోగ్య శిబిరాలు వినియోగించుకోవాలి

రేపల్లెలో పశువులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

ప్రజాశక్తి - రేపల్లె

రైతులు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు వినియోగించుకోవాలని పశు వైద్య అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని విశ్వేశ్వరం గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ సహకారంతో పశు వైద్య శిభిరం నిర్వహించారు. ఎడి డాక్టర్ బెల్లంకొండ నాంచారయ్య, బాలభాస్కర్ వైద్య శిభిరం ప్రారంభించారు. శిబిరంలో 32 మంది పాడిరైతులకు సంబందించిన 94 పశువులను పరీక్షించినట్లు తెలిపారు. ఇలాంటి క్యాంపులు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నిజాంపట్నం, తుమ్మల, కూచిపూడి పశు వైద్యాధికారులు డాక్టర్ కరీముల్లా, డాక్టర్ మీనాక్షి దేవి, డాక్టర్ హేమ ప్రియా, దేవర్ధన్, వంశీ, సత్య పాల్గొన్నారు.

నిజాంపట్నం : ఉచిత పశువైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని పశుపోషకులను రేపల్లె ఎడి బెల్లంకొండ నాంచారయ్య కోరారు. మండలంలోని కళ్లిఫలంలో పశువులకు చికిత్స శిబిరం నిర్వహించారు. డాక్టర్ చలపతి, డాక్టర్ షేక్ కరిముల్లా, డాక్టర్ ఎ ప్రవీణ్ కుమార్, డాక్టర్ ఎం హేమప్రియ 54 పశువులకు గర్భకోశ చికిత్స అందించారు. కార్యక్రమంలో కూచినపూడి సొసైటీ అధ్యక్షులు డి వెంకటేశ్వరరావు (డీవీఆర్), సత్య సాయి సేవా సమితి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కోతకు గురైన వంతెన పరిశీలిస్తున్న కరణం వెంకటేష్

తీరం వెంట 'కరణం' పర్యటన

ప్రజాశక్తి - చీరాల

తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న తీర ప్రాంతాలను వైసీపీ ఇంచార్జి కరణం వెంకటేష్ బాబు బుధవారం పరిశీలించారు. వాడరేవు, రామాపురం ప్రాంతాల్లో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న రహదారులు, వంతెనలను పరిశీలించారు. మత్స్యకారుతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన బాధితులను తక్షణమే ఆదుకోవాలని కోరారు. కోతకు గురైన రహదారి, వంతెనలు పునరుద్ధరించాలని కోరారు. ఆయన వెంట కౌన్సిలర్ కీర్తి వెంకట్రావు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆందోళనతో ప్రిన్సిపల్ సెలవు

ప్రజాశక్తి - చీరాల

ఎపి మోడల్ కళాశాల ప్రిన్సిపాల్ సరళ తమ వద్ద అక్రమంగా అధిక మొత్తంలో ఫీజుల పేరుతో నగదు వసూలు చేసిందని ఆరోపిస్తూ విద్యార్థులు రోడ్డుపై బైఠాయించారు. దీనిపై డిఈఓ పురుషోత్తం, తహశీల్దారు గోపికృష్ణ కళాశాల వద్దకు చేరుకుని విద్యార్థుల వద్ద సమాచారం సేకరిస్తున్న సమయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రిన్సిపాల్ సరళ 10 రోజులు అనారోగ్య సెలవులో ఉన్నట్లు లేఖ పంపారు. అధికారులు విచారణ చేపట్టిన సమయంలో లీవ్ పెట్టడంతో విద్యార్థుల ఆరోపణలు వాస్తవమేనని, సమాధానం చెప్పలేక లీవ్ పెట్టిందని ఎస్ఎంసి చైర్మన్ దగ్గుబాటి రాంబాబు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అధికారులు పూర్తి విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రిన్సిపాల్ మెడికల్ లీవ్ విషయంపై ఎంఈఓ రమాదేవిని ప్రజాశక్తి వివరణ కోరగా ప్రిన్సిపాల్ అనారోగ్యం సమస్యతో రెండు రోజులుగా రావటం లేదని, బుధవారం మరో 10రోజులు మెడికల్ లీవ్ పెట్టి వెళ్ళినట్లు తెలిపారు.

రికార్డులు సిద్ధంగా ఉంచాలి

ప్రజాశక్తి - నిజాంపట్నం

మండలంలోని పాఠశాలలో హెచ్‌ఎంలు పాఠశాలకు సంబంధించిన రికార్డులు పూర్తిస్థాయిలో సంసిద్ధతగా ఉంచాలని ఎంఇఒ జి గోపాలం అన్నారు. మండలంలోని ఎజికెపేట, శివపురం, అడవులదీవి హెచ్‌డబ్ల్యు వీరంకి వారిపాలెం పాఠశాలలను అకాడమిక్ ఫోరం సభ్యులు సందర్శించారు. పాఠశాలల్లోని రికార్డులు, బోధన సామాగ్రిని పరిశీలించారు. పాఠశాల సందర్శన అనంతరం సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఫోరం సభ్యులు ఓ వెంకటేశ్వరరావు, సిహెచ్ బాపయ్య, డి హరిబాబు, శివరామకృష్ణ పాల్గొన్నారు.

యుహెచ్‌సి నిర్మాణ పనులు పరిశీలిస్తున్న కమిషనర్

యుహెచ్‌సి పటిష్టంగా నిర్మించండి

ప్రజాశక్తి - బాపట్ల

పట్టణంలోని 11వ వార్డు ప్యాడిసన్ పేట లే అవుట్ వద్ద నిర్మాణ దశలో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రం భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ జి రఘునాథరెడ్డి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న భవన సముదాయాన్ని ఆయన బుధవారం పరిశీలించారు. నిర్మాణం నాణ్యతలో ఎటువంటి రాజీ పడకుండా పటిష్టంగా నిర్మించాలని కాంట్రాక్టరుకు సూచించారు. అనంతరం 23వ వార్డు వివేకానంద కాలనీ మునిసిపల్ పార్కును పరిశీలించారు. పార్కు సుందరీకరణ పనులు పూర్తయిన అనంతరం ప్రారంభోత్సవంకు సిద్ధం చేయాలని అన్నారు. ఆయన వెంట మున్సిపల్ డిఈ ఎస్ఎస్ఆర్ కృష్ణారెడ్డి ఉన్నారు.

దర్శిలో వైసిపి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ

మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించడం..

పేద విద్యార్థులకు అన్యాయం చేయడమే..

వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయటం పేద విద్యార్థులకు అన్యాయం చేయడమేనని స్థానిక ఎమ్మెల్యే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పొదిలి రోడ్డులోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి గడియార స్తంభం సెంటర్ వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో భారీ ర్యాలీ జరిగింది. అనంతరము గడియార స్తంభం సెంటర్ వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ తహశీల్దార్ దేవప్రసాద్‌కు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ నాయకులతో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మీడియాతో బూచేపల్లి మాట్లాడుతూ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపేందుకు భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు వెన్నపూస వెంకటరెడ్డి, తూము వెంకటసుబ్బారెడ్డి, చింత శ్రీనివాస్‌రెడ్డి, కాకల కృష్ణారెడ్డి, వెంకటసుబ్బయ్య, ఎంపీపీలు బోరి గొర్ల ఉషా, మురళి, సుంకర సునీత, బ్రహ్మనందరెడ్డి, జడ్‌పిటిసిలు రత్నంరాజు, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు రామ్‌భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

'పది' ఫీజు చెల్లింపునకు 25 వరకు గడువు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

మార్చిలో జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ఫీజు చెల్లింపు షెడ్యూల్‌ను ప్రభుత్వం ప్రకటించినట్లు డిఇఒ కిరణ్‌కుమార్ బుధవారం వివరాలు విడుదల చేశారు. రెగ్యులర్ విద్యార్థులు, ఒకసారి ఫెయిల్ అయిన విద్యార్థులు, వృత్తి విద్యా (ఒకేషనల్) విద్యార్థులు ఎటువంటి ఆలస్య రుసుము లేకుండా ఈ నెల 13 నుండి 25 వరకు ఫీజు చెల్లించవచ్చని తెలిపారు.

సొంతింటితో ప్రతి ఒక్కరికీ ఆత్మగౌరవం

- జిల్లాలో 7372 ఇళ్ళ నిర్మాణం
- గృహ ప్రవేశాల కార్యక్రమంలో కలెక్టర్ రాజాబాబు వెల్లడి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సొంత ఇంటితో ప్రతి ఒక్కరికీ ఆత్మగౌరవం లభిస్తుందని కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. అర్హులందరికీ సొంత ఇల్లు నిర్మించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు. రాష్ట్ర గహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత (2024 జూన్) రాష్ట్రవ్యాప్తంగా పూర్తిచేసిన మూడు లక్షల గృహప్రవేశాల కార్యక్రమం బుధవారం చేపట్టింది. ఇందులో భాగంగా జిల్లాస్థాయి కార్యక్రమాన్ని ఒంగోలు నగరం కేశవరాజు కుంట ప్రాంతంలో హౌసింగ్ అధికారులు నిర్వహించారు. కలెక్టర్ తో పాటు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన రావు, ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, నగర మేయర్ గంగాడ సుజాత, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 7372 ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, వీటి లబ్ధిదారులకు రూ.17.77 కోట్ల ఆర్థిక ప్రయోజనం కలిగిందన్నారు. వివిధ నిర్మాణ దశలు పూర్తి చేసుకున్న 11,443 మంది లబ్ధిదారులకు రూ.18.36 కోట్ల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించినట్లు చెప్పారు. గతంలో రూ.1.80 లక్షలతో పోల్చితే ప్రధానమంత్రి ఆవాస్ యోజన - 2.0 పథకంలో రూ.2.50 లక్షలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పాతవారికి కూడా ఈ పెంపును వర్తింప చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, పివిటిజి(చెంచు)లకు ఇళ్ల నిర్మాణానికి అదనపు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాలను వినియోగించుకుని అర్హులందరూ ఇల్లు నిర్మించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

లబ్ధిదారులకు తాళం చెవి అందజేస్తున్న కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యే దామచర్ల

సొంతింటి కల కూటమి లక్ష్యం

పేదలకు సొంత ఇల్లు ఉండాలనేది కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఒంగోలు నియోజకవర్గంలో 400 ఇళ్ల నిర్మాణం పూర్తయ్యాయన్నారు. లబ్ధిదారులకు రూ.95 లక్షల ఆర్థిక ప్రయోజనం కలిగిందన్నారు. వివిధ దశలలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న 721 మందికి రూ.1.86 కోట్ల ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు. టిడ్కో ఇళ్లను త్వరలోనే లబ్ధిదారులకు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్ మాట్లాడుతూ గృహప్రవేశాలు చేస్తున్న పేదల జీవితాలలో ఇది ఒక పండుగ రోజు అని వ్యాఖ్యానించారు. ఒంగోలు మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ పేదల ఆకాంక్షలను నెరవేర్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇళ్ల స్థలాలతో పాటు ఇళ్ల నిర్మాణాన్ని కూడా చేపడుతున్నట్లు తెలిపారు. అర్హులందరూ ఈ అవకాశాలను వినియోగించుకోవాలని ఆమె సూచించారు. తొలుత ఇల్లు మంజూరు అయిన పి. రమాదేవి - శ్రీనివాసరావు దంపతుల గృహ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో వీరు పాల్గొన్నారు. ఇంటి నిర్మాణం పూర్తి అయిన బి. సుభాషిణి - కోటేశ్వరరావు దంపతులకు ఇంటి తాళపు చెవి అందించి, ప్రభుత్వం తరపున కొత్త వస్త్రాలను వీరు అందజేశారు. కొత్తగా ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులకు కూడా సంబంధిత పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, హౌసింగ్ పీడీ శ్రీనివాస ప్రసాద్, ఒంగోలు ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వర రావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి..

కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

అఖిల భారత సహకార వారోత్సవాలను జిల్లాలో ఈ నెల 14 నుంచి 20 వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని న్యూ విసి హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ వారు ప్రచురించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 14 నుండి 20 వరకు 72 వ అఖిల భారత సహకార వారోత్సవాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సహకార వారోత్సవాలను "ఆత్మ నిర్భర్ భారత్ కి సహకార సంఘాలు వాహనాలు" అనే నినాదంను , 2025 సహకార వారోత్సవాల సందర్భంగా కేంద్రప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఐక్యరాజ్య సమితి, ఈ సంవత్సరం ను అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి సి హెచ్.శ్యాంసన్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి రమేష్ బాబు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వేణుగోపాల్ ,ఇతర జిల్లా అధికారులు, సహకార శాఖ కార్యాలయ సూపరెండెంట్లు ఎల్. సుధాకర రావు, శివ చైతన్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మానసిక వికలాంగులకు అన్ని సదుపాయాలు

మానసిక వికలాంగులకు కావలసిన అన్ని సౌకర్యాలను, సదుపాయాలను వెంటనే ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ విద్యాశాఖ అధికారులకు సూచించారు. బుధవారం బాపట్ల మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గల భవిత కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. సందర్భంగా కలెక్టర్ మానసిక వికలాంగుల యొక్క యోగక్షేమాలను, ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, బాపట్ల మండల విద్యాధికారి నిరంజన్, ఐఇడి కోఆర్డినేటర్ జోష్ణ తదితరులు పాల్గొన్నారు.

సహకార వారోత్సవాల క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

ఆటిజం కేంద్రం ఏర్పాటుకు స్థల సేకరణ

బాపట్ల మున్సిపల్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో ఆటిజం కేంద్రం ఏర్పాటుకు స్థల సేకరణ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులకు సూచించారు. బుధవారం బాపట్ల మున్సిపల్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని నూతన భవనంలో తాత్కాలికంగా ఆటిజం కేంద్రం నిర్వహణ కోసం కేటాయించిన గదులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో బాపట్ల మండల రెవెన్యూ అధికారి సలీమా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, ఐ ఈ డి కోఆర్డినేటర్ జ్యోష్న తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం

జిల్లాలో ప్రభుత్వం మంజూరు చేసిన ప్రాజెక్టు పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ న్యూ వి.సి హాల్ నుంచి రహదారుల అభివద్ధి,పర్యాటక శాఖ స్వదేశీ దర్శన్, నిజాంపట్నం షిప్పింగ్ హార్బర్, ఆక్వాపార్క్ తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ వీక్షణ సమావేశం నిర్వహించారు. సమావేశం లో మత్స్యశాఖ డి.డి గాలి దేవుడు, ఆర్ అండ్ బి శాఖ డి.ఇ.ఇ శ్రీనివాసరావు, పర్యాట కశాఖ డి.ఇ.ఇ కుమార్, డిస్టిక్ హాస్పిటల్స్ కోఆర్డినేటర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన

ప్రతి రైతు సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేసే విధంగా సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అధికారులకు పలు సూచనలు చేశారు. బుధవారం బాపట్ల మండలం ముత్తాయపాలెంలోని లోటస్ పాండ్ రిసార్ట్ లో రైతు సాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకతి వ్యవసాయ పై నిర్వహిస్తున్న ఐదు రోజుల జిల్లాస్థాయి ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా మూడో రోజు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా ప్రకతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ సయ్యద్ అక్తర్ హుస్సేన్, జిల్లా ఇన్చార్జి వ్యవసాయాధికారి అన్నపూర్ణ,బాపట్ల తహసిల్దార్ సలీమా పాల్గొన్నారు.

కబడ్డీలో జట్టుకు అభినందనలు

అండర్-16 కబడ్డీ పోటీలలో రాష్ట్ర స్థాయిలో బాపట్ల జిల్లా మొదటి స్థానంలో నిలవడం చాలా గర్వంగా ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. విజేతలైన క్రీడాకారులను బుధవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ లో జిల్లా కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో డి ఎస్ డి ఓ శ్రీనివాసులు, విజేతలైన కబడి క్రీడాకారులు, కోచ్‌లు పాల్గొన్నారు.

సర్వీస్ సమాచారాన్ని ఆన్‌లైన్ చేయాలి..

ఎస్పీ బి. ఉమామహేశ్వర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కొనసాగుతున్న పోలీస్ ఉద్యోగుల సర్వీస్ కు సంబంధించిన సమాచారం ఎంప్లాయి సర్వీస్ మేనేజ్మెంట్ సిస్టమ్ (ఈఎస్ఎం) ద్వారా ఆన్‌లైన్ చేయు ప్రక్రియ వేగవంతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ అధికారులను ఆదేశించారు.

బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేకంగా జరుగుతున్న ఈఎస్ఎం ప్రక్రియను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. సిబ్బంది సర్వీస్ బుక్ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధానం, అందులో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలు, రోజువారీగా నమోదవుతున్న ఉద్యోగుల వివరాల సంఖ్య తదితర వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పోలీస్ ఉద్యోగికి సంబంధించిన శాఖపరమైన, వ్యక్తిగత వివరాలను కచ్చితంగా ఈఎస్ఎంలో పొందుపరచాలని, నవంబర్ 30 నాటికి ఈ ప్రక్రియను పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు ఏవో బి.శ్రీనివాసరావు, వివిధ సెక్షన్ లకు చెందిన సూపరింటెండెంట్‌లు, ఇతర పోలీస్ అధికారులు, డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.